కర్నూలు | నంద్యాల
వార్త
7 సెప్టెంబర్ , 2023 గురువారం పేజీలు 4

## నీటి విడుదలను నిలిపివేయాలి-కోట్ల



**గోనెగండ్ల సెప్టెంబరు 6 ప్రభాతవార్త**
జీడీపీ నుంచి వృధాగా విడుదల చేస్తున్న నీటి విడుదలను జీడీపీ అధికారులు వెంటనే నిలిపివేయాలని కేంద్ర మాజీ మంత్రి,టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు.బుధవారం ఆయన గాజులదిన్నె ప్రాజెక్టు, క్రస్ట్‌గేట్లను సందర్శించారు. నీటి ఎందుకు వృధాగా వదులుతున్నారని జీడీపీ అధికారులను ఆయన ప్రశ్నించారు.నీటి విడుదలను వెంటనే నిలిపివేయాలన్నారు. ఇందుకు స్పందించిన అధికారులు సాయంత్రం లోపు నీటి విడుదలను నిలిపివేస్తామని తెలిపారు.కోట్ల మాట్లాడుతూ రాయలసీమలో నేడు కరువు తాండవిస్తుందని దీనికి కారణం సీఎం విధానమేనన్నారు. సీమలో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు కేటాయించకపోవడం కారణంగా ఆయా ప్రాంతాలలో ఉన్న ప్రాజెక్టు ఆయకట్టు భూముల్లో నీరు లేక సాగు చేసిన పంటలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం ఎల్‌ఎల్‌సీ నీరుకూడా ఈ ప్రాంతానికి సక్రమంగా విడుదల కావడం లేదన్నారు.ఇక జిల్లాలో మంత్రులు,ఎమ్మెల్యేలు రైతుల సమస్యలు పట్టించుకోకపోవడంతో వారు ఉన్న లేనట్టేనని తెలిపారు.శ్రీశైలంలో నీరు లేదని అన్నారు. అలాగే జూరాల, సుంకేసుల, హం ద్రీనీవా, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు,మల్యాల నిరుప యోగంగా మారిపోయాయని తెలిపారు.గత టీడీపీ ప్రభుత్వం రాయలసీమ ప్రాజెక్టుల నిర్మాణం కోసం,ఎల్లెల్సీ ఆధునీకీకరణ కోసం రూ.4వేల కోట్లు కేటాయించడమే గాక రాయలసీమ ప్రాజెక్టుల కోసం రూ.20వేల కోట్లు కేటాయించిందని జగన్ ప్రభుత్వం రాగానే వాటిని రివర్స్ టెండర్ పేరుతో నాశనం చేశాడని తెలిపారు.ప్రాజెక్టు నిర్మించి ఉంటే నేడు రైతులకు ఇంత కరువు వచ్చేది కాదని ఆయన వివరించారు.జిల్లాలో ఉన్న మంత్రులు,ఎమ్మెల్యేలు ప్రాజెక్టు గురించి కాకుండా ఇసుక అక్రమ రవాణామీద శ్రద్ధ ఎక్కువగా ఉందని అన్నారు.ఈ ఖరీఫ్ సీజన్‌లో పంట నష్టపోయిన రైతులకు పంట ప్రకారం విలువను కట్టి పరిహారం ఇవ్వాలని ప్రతి రైతుకు తక్కువ కాకుండా రూ.20 వేలు ఇవ్వాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలం మైందని సంక్షేమ పథకాల పేరుతో లక్షల కోట్ల అప్పులు తీసుకువచ్చి రాష్ట్రాన్ని ఆధోగతి పాలు చేశారని ఆయన అన్నారు.టీడీపీ అధికారం లోకి వచ్చిన ఏడాది లోపు ఆర్‌డిఎస్, గుండ్రేవుల, వేదవతి ప్రాజెక్టులను పూర్తి చేసి ఎల్లెల్సీ అండర్‌గ్రౌడ్ పైప్‌లైన్ ఏర్పాటు చేసి తమ నిజాయితిని, రైతులపై టీడీపీకి ఉన్న ప్రేమను నిరుపించు కుంటామని ఆయన తెలిపారు.అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలోనే కాన్పులు.. జరిగేలా చర్యలు తీసుకోవాలి

**: జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్**

**నంద్యాల, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రభుత్వాసుపత్రిలోనే గర్భిణి స్త్రీలు జన్మనిచ్చేలా అని ్న జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.రాగిరి వెంకటరమణ, డిసిహెచ్‌ఎస్ కో-ఆర్డినేటర్ డా.జఫ్రుల్లా, డా.వరప్రసాద్, ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ ఉపేంద్రనాథ్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర ్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రుల్లో లక్ష్యం మేరకు ప్రసవాలు జరిగేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. పేద ప్రజలు అనవసరంగా ప్రైవేట్ అసుపత్రులకు వెళ్లి డబ్బు వృధా చేసుకోకుండా ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాలు చేయాలని ఆదేశించారు. గ్రామాల్లోని ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు తదితర వైద్యసిబ్బంది నెలవారి లక్ష్యాలను ఖచ్చితంగా సాధించాలని కలెక్టరు సూచించారు. బనగానపల్లెలో వంద పడకల అసుపత్రి స్థాయికి చేరుకున్న నేపథ్యంలో చుట్టుపక్కల గ్రామాలైన ఉప్పలపాడు, అవుకు, టంగుటూరు, పలుకూరు, తదితర పిహెచ్‌సిలను అనుసంధానం చేసి రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యసిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో పలువురు డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.




## నిద్ర నుంచి.. లెగు డాడీ...!

- సందీప్‌కుమార్ మరణించాడని తెలుసుకొని బోరుమని ఏడ్చిన కుమార్తె, భార్య
- అనారోగ్య కారణంతో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న కానిస్టేబుల్
- పోస్టుమార్టంకు ఆస్పత్రికి.. ఆపై అంత్యక్రియలకు సొంతూరు గుమ్మనూరుకు తరలింపు
- దగ్గరుండి సేవలందించిన పోలీసులు









**డాడీ నిద్ర నుంచి లెగు... నన్ను చూడు అంటూ కుమార్తె అనూషశ్రీ తండ్రిని లేపడానికి ప్రయత్నించింది. ఏమండీ లేవండి అంటూ భార్య హేమలత కానిస్టేబుల్ సందీప్‌కుమార్ మృతదేహంపై పడి రోధిస్తున్న తీరు స్థానికులను, పోలీసు సిబ్బందిని కంటతడి పెట్టించింది.**

**ఆదోనిటౌన్, సెప్టెంబర్06, ప్రభాతవార్త ;**
2011 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ సందీప్‌కుమార్ (32) ఆదోని డీయస్పీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్గఆ పనిచేస్తున్నాడు. మృతుడిది ఆలూరు తాలూకా చిప్పగిరి మండలం గుమ్మనూరు గ్రామం. గ్రామానికి చెందిన నారాయణ స్వామి పెద్ద కుమారుడు సందీప్‌కుమార్. మృతుడికి భార్య హేమలత, ఒక కుమార్తె అనూషశ్రీ ఉన్నారు. ఆదోని పట్టణంలోని ఓ ప్రయివేట్ పాఠశాలలో కుమార్తె ఆరో తరగతి చదువుతోంది. బుధవారం ఉదయం ఇంట్లో బెడ్ రూమ్‌లో ఫ్యాన్‌కు జంక్షన్ వైరుతో సందీప్‌కుమార్ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉదయం హాలులో తల్లీ, కుమార్తె పడుకున్ననరు. డాడీ అని రూములోకి కుమార్తె వెళ్లి చూడగానే ఫ్యాన్‌కు సందీప్కఉమార్ వేలాడుతున్నాడు. భార్య హేమలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూటౌన్ సీఐ శ్రీనివాసనాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సందీప్‌కుమార్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు న్నాడని చెప్పారు. జీవితంపై విరక్తి చెంది క్షణికావేశంతో జంక్షన్ బాక్సు వైరుతో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్ప డినట్లు తెలిపారు. ఉదయం నిద్రలేచిన కుమార్తె అనూషశ్రీ గదిలోకి వెళ్లి చూడగా ఫ్యాన్‌కు వేలాడుతున్న దృశ్యాన్ని చూసి తల్లికి చెప్పిందన్నరు. ఈ విషయం తెలుసుకుని సంఘటనా స్థలానికి వెళ్లి, మృతదేహాన్ని ఫ్యాన్ నుంచి తీసి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించడం జరిగిందన్నరు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

**- మృతదేహం సొంతూరుకు తరలింపు**
సందీప్‌కుమార్ స్వగ్రామమైన ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండలం గుమ్మనూరు గ్రామానికి అంత్యక్రియల నిమిత్తం అంబులెన్స్‌లో తరలించారు.

**- పోలీసులే దగ్గరుండి..**
ఆత్మహత్య చేసుకున్న సందీప్‌కుమార్ విషయాన్ని తెలుసుకున్న డీయస్పీ శివనారాయణస్వామి, సీఐలు విక్రమసింహా, శ్రీనివాసనాయక్, ఎస్ఐ చంద్ర, సిబ్బంది లక్ష్మణ్, విష్ణు తదితర పోలీసులు వెంటనే కానిస్టేబుల్ ఇంటికి చేరుకున్నారు. ఫ్యాన్‌కు వేలాడుతున్న దృశ్యాన్ని చూసి ఆశ్చర్యపోయారు. వెంటనే మృతదేహాన్ని కిందకు దింపి, అంబులెన్స్‌లో పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అదేవిధంగా సొంతూరుకు మృతదేహ్నన తరలించేందుకు దగ్గరుండి చర్యలు తీసుకున్నారు. విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేసి అనారోగ్యం కారణంగా క్షణికావేశంలో సందీప్‌కుమార్ ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరమని పోలీసులు వాపోయారు.

## మాజీ ఎమ్మెల్యే బీసీ స్వగృహంలో బస చేయనున్న.. టీడీపీ అధినేత

**- బసచేసే ప్రాంతాన్ని పరిశీలించిన పోలీసులు, టీడీపీ నాయకులు**

**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్6, ప్రభాతవార్త:**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుత్తిలో జరిగే బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి హాజరుకానున్నారు. ఇందులో భాగంగానే గుత్తిలో జరిగే కార్యక్రమం అనంతరం గురువారం బనగానపల్లె పట్టణంలోని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి స్వగృహం నందు చంద్రబాబు నాయుడు బస చేయనున్నారు.ఆయన బస చేయు ప్రాంతాన్ని డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, బనగానపల్లె సీఐ తిమ్మారెడ్డి,ఎస్ఐ పి.రామిరెడ్డి, నందివర్గం ఎస్ఐ రామాంజనేయరెడ్డి,టీడీపీ జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్,డోన్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డిలు కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్,వెంకటాపురం నాగేశ్వరరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సంపూర్ణ ఆరోగ్యం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష..

**: స్పెషల్ చీఫ్ సెక్రటరీ పూనం మాల కొండయ్య సమీక్ష**

**కర్నూలు, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త :**
బుధవారం ఉదయం స్పెషల్ చీఫ్ సెక్రెటరీ పూనమ్ మాలకొండయ్య గారు సి.ఎం.ఆఫీస్ మరియు ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ కృష్ణబాబు గారు అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశము నిర్వహించినారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఆకాంక్ష మేరకు ప్రతి గ్రామ సచివాలయం వారీగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అమలుకు చేయవలసిన పనులు, శిక్షణ, ఏర్పాట్లు మరియు వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లకు వివరించారు. వారి నుండి సలహాలు స్వీకరించి నారు మరియు వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. మొదట గ్రామ వార్డు సచివాలయాల వాలంటీర్ / ఏ.ఎన్.ఎం.లు గ్రామంలో ఒక సగం వాలంటీరు మిగిలిన సగం గ్రామం ఏ.ఎన్.ఎం. సెప్టెంబర్ 15 తారీఖు నుండి ఇంటింటికి తిరిగి ఇంట్లో ఉన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు మొదలగు వారి అనారోగ్య సమస్యలను గుర్తించి వారికి కావలసిన వైద్య సదుపాయాల వివరాలు సేకరించి వాటిని ఒక ప్రత్యేకమైన యాప్ లో 15 రోజుల లోపు అప్లోడ్ చేయవలసి ఉంటుంది. ఆ గ్రామానికి జగనన్న ఆరోగ్య సురక్ష టీం ఎపుడు వస్తారు అన్న విషయం వారికి తెలియజేసి వారిని ఆ



రోజు శిబిరం దగ్గరకు తీసుకొని వెళ్ళవలసి ఉంటుంది. గ్రామంలోని పాఠశాలలో ఉన్న విద్యార్థులకు తల నుండి మొదలుకొని పాదం వరకు దేహం లో ఉన్న సమస్యలు మరియు కంటి సమస్యలను ఏ.ఎన్.ఎం. మరియు ఉపాధ్యాయులు గుర్తించి ఆ సమాచారం కూడా యాప్ లో అప్లోడ్ చేయవలసి ఉంటుంది. క్యాంప్ సమయంలో కంటి చూపు సరిగా లేని విద్యార్థులను పరీక్షించి కావలసిన కళ్ల అద్దాలు కూడా ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. గ్రామాల్లో జరిగిన విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పట్టణ మరియు మున్సిపాలిటీలలో కూడా జరపాలని అందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించినారు . ఏర్పాట్లు కొరకు కలెక్టర్లు సంబంధిత అధికారులతో సమీక్షించుకొని సెప్టెంబర్ 30 వ తారీకు మొదలుకానున్న జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అమలుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించినారు. కర్నూలు వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఇన్చార్జి కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య, డిఎంహెచ్ఓ. రామ గిడ్డయ్య , నాగరాజు నాయుడు డి.పి.ఓ. , సోషల్ వెల్ఫేర్ డీ.డీ.శ్రీనివాసులు , వెంకటలక్ష్మి బీ.సీ వెల్ఫేర్ డీ.డీ. ,ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు...

## "కొలిమిగుండ్ల మండలంలో పండగపూట విషాదం .."

- వేర్వేరు ప్రమాదాల్లో ఇరువురు మృతి ..
- చిన్నపాటి నిర్లక్ష్యంతో రెండు నిండు జీవితాలు బలి
- విద్యుత్‌షాక్‌తో ఒకరు - రోడ్డు ప్రమాదంలో మరొకరు





2లో

**కొలిమిగుండ్ల, సెప్టెంబరు 6, ప్రభాతవార్త**
శ్రీకృష్ణాష్టమి పర్వదినం రోజున కొలిమిగుండ్ల మండలంలో తీవ్ర విషాదం నెలకొంది. చిన్నపాటి నిర్లక్ష్యం రెండు నిండు జీవితాలను బలి తీసుకుంది. తల్లి దండ్రులు అల్లారు ముద్దుగా పెంచుకున్న కుమారుడు ఒక రైతే, కుటుంబాన్ని ఆదుకోవాల్సిన వయసులో ఎదిగిన యువకుడు మరొకరు. చిన్నపాటి నిర్లక్ష్యంతో విద్యుత్ షాక్ తగిలి యువకుడు మృతి చెందిన విషాదకర సంఘటన..

## అనంతమైనతత్వం.. శ్రీకృష్ణతత్వం..!

- గోకుల కృష్ణా..గోపాలకృష్ణా మురిపెం నీదయ్యా..
- కృష్ణా ముకుందా మురారి..!! - వందే జగద్గురుమ్..
- నేడు శ్రీకృష్ణ జన్మాష్టమి...



**""సొగసైన శిఖి పింఛం..వేణువు గీతం.. నల్లనయ్య రూపం.. అల్లరి అపురూపం.. చిలిపిచేష్టలతో గారడీ.. గోపకాంతలను ఆట పట్టించడం.. గోవులను మేపడం గోకులాన్ని పాలించడం.. జీవకోటి చేతి తోలుబొమ్మలే అని చాటిన గోపాలకృష్ణా.. నందనందనా.. నవనీతచోరా.. బృందావనమాలి రారా.. మా ఇంటికి ఒకసారి అంటూ కృష్ణాష్టమి పర్వదినాన భక్తులు వెన్నదొంగకు స్వాగతం పలుకుతున్నారు"".**

**కోసిగి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త**
"శ్రీకృష్ణుడు..అనే పేరు వినిపించగానే చిలిపితనం..ధీరోదాత్తత, రాజకీయ చతురత, ధర్మకర్తవ్య నిరతి గుర్తుకు వస్తాయి.. ఇంతటి విభిన్నమైన జీవన గమనం గల పాత్ర పురాణాలలో మరేది కనిపించదంటారు పెద్దలు.. అష్టమి నాడు కష్టాల మధ్య పుట్టి చిన్న గ్రామం లో పెరిగి.. మహా యుద్ధం కురుక్షేత్రం లో ప్రధాన పాత్ర పోషించారు. శ్రీకృష్ణుని జన్మదినం దేశమంతటా నేడు నిర్వహించనున్నారు"..
మన దేశం సంస్కృతి, సంప్రదాయాలకు నిలయం..ఇక్కడ పురాణాలు, ఇతిహాసాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ముఖ్యంగా మహాభారతం.. అంతకు మించి అందులోని భగవద్గీతను ఎంతో పవిత్రంగా ఆరాధిస్తారు. ఆయన భారత, భాగవతాలు రెండింటిలోనూ ప్రధాన పాత్ర వహించారు. అందుకే దశావతారాలలో కూడా కృష్ణావతరానికి ఎంతో విశిష్టిత ఉంది.. రాముడిగా సున్నిత మనస్కుడై సచ్ఛీలత, ధర్మపాలనలతో లోకానికి ఆదర్శంగా నిలిచారు. కృష్ణునిగా రాజకీయ దురంధరునిగా, మంత్రాంగ నిపుణునిగా, లీలామానుష వేషదారిగా నేడు మనం పాటిస్తున్న అన్ని ధర్మాలను ఆనాడే తెలియజెప్పారు. . భారత, భాగవతాలలో శ్రీకృష్ణుడు తన లీలల ద్వారా లోకానికి ధర్మాన్ని సాక్షాత్కరింపజేసారు.. ద్వాపర యుగంలో శ్రీమహావిష్ణువు కృష్ణుడిగా అవతారం దాల్చినట్లు పురాణాలు తెలుపుతున్నాయి..
: పురాణాల ప్రకారం మధురను పాలించే ఉగ్రసేనుడు వృద్ధుడు కావడంతో అత్యాశపరుడైన అతని కుమారుడు కంసుడు తండ్రిని కారాగారంలో బందించి అధికారాన్ని చేజిక్కించుకుంటాడు. కంసుడు తన సోదరి దేవకిని యాదవ రాజైన వసుదేవుడికి ఇచ్చి వివాహం చేసాడు. సోదరి అంటే ఎంతో ప్రేమించే కంసుడు ఆమెకు వివాహమైన తరువాత అత్తారింటికి పంపేందుకు స్వయంగా తానే రథం పడుపుతాడు.. సోదరి ఎనిమిదో సంతానం వల్ల ప్రాణ గండం ఉందని మార్గమధ్యంలో ఆకాశవాణి కంసుడిని హెచ్చరిస్తుంది. దీంతో తన సోదరినే చంపేందుకు పథకం రచిస్తాడు....

2లో

## పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు తప్పయించండి - ఇంఛార్జి కలెక్టర్ మౌర్య

**కర్నూలు, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త :**
0-5 సంవత్సరముల లోపు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు తప్పక వేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనస్సు 5.0 కార్యక్రమాన్ని వైద్య,ఆరోగ్య శాఖ సిబ్బందితో ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సమీక్ష నిర్వహించారుఈ సందర్భంగా ఇంఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాలు వేసుకోని 0-5 సంవత్సరముల లోపల పిల్లలను , గర్భిణీలను గుర్తించి వ్యాధి నిరోధక టీకాలు వేయించడమే జాతీయ ఆరోగ్య మిషన్ ఇంద్రధనస్సు 5.0 కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యం అని ఇంఛార్జి కలెక్టర్ పేర్కొన్నారు. ఆగస్టు 7 నుంచి 12 వరకు మొదటి విడతలో




ఉధృత మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమంలో భాగంగా రొటీన్ వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాలు నిర్వహించామని.రెండో విడతగా, సెప్టెంబర్ 11 నుంచి 16 వరకు,మూడో విడతగాఅక్టోబర్ 9 నుంచి 14 వరకు మొత్తము మూడు విడతలో ఉధృత మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమంలో భాగంగా రొటీన్ వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.సంబంధిత శాఖల అధికారులు అందరూ సమన్వయం తో పనిచేసి 0-2 సంవత్సరంలో టీకాలు వేసుకోకుండా వున్న పిల్లలకు,0-5 సంవత్సరంలోపల ఓపీ1,ఓపీ,ఆఖగి బూస్టర్ వేసుకొని పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించి 2023 కి మీజిల్స్, రుబెల్లా లేని జిల్లా మరియు రాష్ట్రం గా తీర్చి దిద్దాలనే లక్ష్యనీగా పని చేయాలని ఇంఛార్జి కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎమ్ హేచ్ ఓ డాక్టర్ రామ గిడ్డయ్య, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం భాస్కర్ రెడ్డి, ఐసిడిఎస్ ఇన్చార్జి పిడి వెంకట లక్ష్మమ్మ,సర్వజన ప్రభుత్వ వైద్యశాల డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాసరావు, డెమో ప్రమీల దేవి,తదితరులు పాల్గొన్నారు

## తమిళనాడు మంత్రి ఉదయనిది స్టాలిన్.. హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి

**- కర్నూలులో విశ్వహిందూ పరిషత్ కేంద్రీయ ప్రధాన కార్యదర్శి మిలింద్ పరాండే**

**కర్నూలు విద్య, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** స్థానిక కర్నూలు నందు నంద్యాల చెక్‌పోస్టు వద్ద భరతమాత గుడి అవరణలో విశ్వహిందూ పరిషత్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో విశ్వహిందూ పరిషత్ శతాబ్ది ఉత్సవాలను ప్రారంభించడానికి వచ్చిన విశ్వహిందూపరిషత్ కేంద్రీయ ప్రధాన కార్యదర్శి మిలింద్ పరాండే విచ్చేశారు. వారు మాట్లాడుతూ భారత దేశంలో మెజార్టీ ప్రజలుగా ఉన్న హిందువులు పాటించే సనాతన ధర్మం కరోనా వైరస్ లాంటిందని దాన్ని పూర్తిగా నిర్మూలించాలని దుర్భాషలాడిన తమిళనాడు క్రీడామంత్రి స్టాలిన్ కుమారుడైన ఉదయనిధి స్టాలిన్‌ను వెంటనే మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నామన్నారు. రాజ్యాంగ బద్దంగా అందరికి ఓట్లను స్వీకరించి మంత్రిగా ప్రమాణం చేసేటప్పుడు అన్ని మతాలను, వర్గాలను....



2లో

## వాలంటీర్లు.. బహుపరాక్..!

**- ముఖ్యమంత్రి కార్యాలయం నుండి మాట్లాడుతున్నానని చెప్పి లబ్దిదారుల నుండి నిధులు కాజేసిన వైనం**

**మోసాలకు కొదువలేకుండా పోతుంది. ఏవరిని ఎలా మోసం చేయాలో తెలుసుకునేలోపు బ్యాంకులో నిధులు కాజేస్తున్న సంఘటనలు కోకోళ్ళలుగా జరుగుతున్న సంఘటనల్లో ఈ సంఘటన మచ్చుతునక. వివరాల్లోకి వెళ్లితే**

2లో



**నంద్యాల విద్య, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కార్యాలయం నుండి మాట్లాడుతున్నామని చెప్పి ఓ అపరచిత వ్యక్తి నలుగురి లబ్దిదారుల నుంచి రూ.25,398లు కాజేసిన సంఘటన జిల్లాలో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్లితే నంద్యాల జిల్లాలో ఓ ప్రాంతంలో వాలంటీర్‌కు ఓ అపరిచిత వ్యక్తి నుంచి ఫోన్‌కాల్ వచ్చింది. తాను అమరావతి ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి మాట్లాడుతున్నానని చెపి ్ప మీ క్లస్టర్‌లో అమ్మఒడి జగనన్న విద్యాదీవెన, రైతు భరోసా వంటి పెండింగ్‌లు ఏమైనా ఉన్నాయా అని అడిగాడు. నలుగురు వ్యక్తులు ఉన్నారని వాలంటీర్ అమాయకంగా ఆ వ్యక్తికి ఫోన్‌లో తెలియజేశాడు. బాధితులకు కాన్ఫరెన్స్ కాల్ కలపాలని సూచించాడు. కాన్ఫరెన్స్‌లో లబ్దిదారులతో వాలంటీర్ కూడ మాట్లాడేలా చేసి తనపై నమ్మకం పెంచుకున్నాడు ఆ అపరిత వ్యక్తి ఆ తరువాత ఏదో వెరిఫై చేస్తున్నట్లు ఫోన్‌లో మాట్లాడి

## మోక్షజ్ఞ సేవా సమితి అధ్వర్యంలో.. రక్తదాన శిబిరం

**కర్నూలు న్యూసిటీ, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
నందమూరి బాలకృష్ణ తనయుడు నందమూరి మోక్షజ్ఞ జన్మదినం సందర్భంగా ఎన్‌బికె అండ్ మోక్షజ్ఞ సేవా సమితి కర్నూలు వారి ఆధ్వర్యంలో తలసీమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిర ం ఏర్పాటు చేయడం జరిగింది. ఈశిబిరానికి ముఖ్య అతిథులుగా కర్నూలు అసెంబ్లీ టిడిపి ఇంచార్జీ టీజి భరత్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈసందర ్భంగా టీజి భరత్ మాట్లాడుతూ బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస ్పటల్ చైర్మన్లుగా నందమూరి బాలకృష్ణ క్యాన్సర్ రోగులకు ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. అలాగే ఆయన అభిమానులకు కూడ ప్రజలకు సేవ చేసే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తు ఎంతో మందికి రక్తదానం చేస్తున్నారు. ఈ సేవా సమితి వారు తలసీమియా చిన్నారుల కోసం నందమూరి మోక్షజ్ఞ జన్మదినం సందర ్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈశిబిరంలో నేను పాల్గొనడం చాల సంతోషం కలిగించిందని తెలిపారు. సోమిశెట్టి మాట్లాడుతూ నందమూరి అభిమానుల సేవా కార్యక్రమాల్లోనే కాదు రాజకీయాల్లో కూడ చురుగ్గా పాల్గొనాలని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి అభిమానులందరికి పంచారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు లతీఫ్,ఉపాధ్యక్షులు ఎస్ మోతిలాల్, నగర అధ్యక్షులు ఆర్య శంకర్, అభిమానులు, ప్రతాప్, జావీద్, అస్లాం, షఫీ, సీనియర్ అభిమానులు శివరాం తదితరులు పాల్గొన్నారు.



# అనంతమైనతత్వం.. శ్రీకృష్ణతత్వం..!

**(తరువాయి)** వసుదేవుడి వినతి మేరకు ప్రాణం మీది తీపితో దేవకిని గృహ నిర్బంధం చేసి వసుదేవుడిని కారాగారంలో బంధిస్తాడు..ఆ తరువాత విష్ణు మాయతో ఏడో సంతానం బలరాముడు, ఎనిమిదో సంతానం శ్రీకృష్ణుడు జన్మిస్తారు. పుట్టగానే కంసుడి చెర నుండి బయటపడి ఎన్నో గండాల నుంచి గట్టెక్కిన అష్టమ సంతానం శ్రీకృష్ణుడు యాదవ రాజు నందుడు, యశోద దంపతుల చెంతకు చేరుతాడు.. అక్కడే గోవుల కాపరిగా పెరుగుతాడు. మహావిష్ణువు ఎనిమిదో అవతారమైన శ్రీకృష్ణుడు జన్మించిన అష్టమినే కృష్ణాష్టమిగా దేశమంతా సంబరాలు చేసుకుంటారు. బాల్యం నుంచే తన విశేష ప్రజ్ఞా పాటవాలను కల్గి ఆయన తన నోటిలో తల్లికి చూపిన బ్రహ్మాండ దర్శనం..కంసవధ, పూతనావధ, గోవర్ధనగిరి వృత్తాంతం ఇరుగు పొరుగు వారి ఇండ్లలోని ఉట్టిగిట్టి పాలు, పెరుగు వంటి వాటిని దొంగలించడం వంటివి భక్తుల మనో ఫలకాలపై ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లుతాయి..

**కృష్ణలీలల సందేశమిదే:** శ్రావణ మాసంలో బహుళ అష్టమినాడు అర్ధరాత్రి రోహిణి నక్షత్రంలో శ్రీకృష్ణుడు జన్మించినట్లు పురాణాలు చెబుతున్నాయి.. మహావిష్ణువు అవతారాల్లో శ్రీకృష్ణావతారం విశిష్టమైనది.. అందుకే కృష్ణ పరమాత్మ ఆవిర్భవించిన దివ్య తిథినే కృష్ణాష్టమి వేడుకగా నిర్వహించుకుంటున్నారు. కృష్ణాష్టమిని జన్మాష్టమి, గోకులాష్టమి, అష్టమి రోహిణి అని కూడా పిలుస్తారు. ప్రతి విషయంలోనూ స్వార్థం, ఈర్ష్య, అసూయను విడినాడాలని, మానవజన్మను సార్థకం చేసుకోవాలని శ్రీకృష్ణుడు తన లీలల ద్వారా జ్ఞానోపదేశం చేసాడు. ఆయన చేసిన అన్ని పనుల్లోనూ అర్థం, పరమార్థం కనిపిస్తాయి.. ధర్మ పరిరక్షణలో రాగద్వేషాలకు అతీతంగా పరమాత్మడైన శ్రీకృష్ణుడు వ్యవహరించాడు. కృష్ణాష్టమి నాడు కృష్ణుడిని ఆరాధిస్తే సకల పాపాలు పోతాయని ధర్మార్థ, కామ, మోక్షప్రాప్తి కలుగుతుందని స్కంధ పురాణం చెబుతోంది..

**గోపాలకృష్ణుడు..గోవులకు పూజార్హత కల్పించాడు:** రాజకుమారుడైన శ్రీకృష్ణుడు గోకులం చేరి గోపాలకుడయ్యాడు, అక్కడి గోపాలురకు ప్రియ మిత్రుడయ్యాడు. గోపికలకు ఇష్ట సఖుడయ్యాడు. ప్రకృతి ఒడిలో లీనమై గోవులకు పూజార్హత కల్పించారు. తల్లిలాంటి పల్లెల విలువలను తెలిపారు. కృష్ణుడు అష్టమినాడు గోకులంలో జన్మించారు. గనుకే ఆయన జన్మదినాన్ని గోకులాష్టమిగా పేర్కొంటారు. ప్రభుత్వం కూడా గోవుల సంరక్షణకు ప్రత్యేక పథకాలు అమలు చేస్తోంది. ముఖ్యంగా పలు స్వచ్ఛంద సంస్థలు గోశాలలు ఏర్పాటు చేస్తున్నాయి.

**చిన్ని కృష్ణుని పాదాల, చిన్నారి వేషాలు:** శిశువులున్న పలు ఇళ్లల్లో చిన్నికృష్ణుని పాద ఉత్సవాలు నిర్వహించేందుకు పలువురు కుటుంబ సభ్యులు ఉత్సాహం చూపుతుంటారు..ఇంటి బయట నుండి ఇంట్లోకి పిల్లల పాదాల ముద్రలను వేస్తారు..చిన్నికృష్ణుడు ఈ పాదాలలో తమ ఇళ్లలోకి వస్తాడని విశ్వసిస్తారు..అంతేకాక పలు ఆలయాల్లో, పాఠశాలల్లో చిన్నారులతో బాలకృష్ణుని వేషధారణ పోటీలను నిర్వహించడంతో పాటు కృష్ణుని వేషాలలో కార్యక్రమాలు నిర్వహిస్తారు..

**పూజా విధానం ఎంతో ముఖ్యం:** కృష్ణాష్టమి వేడుకల్లో రాధాకృష్ణుల పూజా విధానానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని పండితులు చెబుతారు.. శ్రీమహా విష్ణువు అలంకార ప్రియుడు, కనుక ఆయన అవతారమైన శ్రీకృష్ణుడిని సైతం వివిధ రకాల అలంకారలతో, అర్చనలతో పూజించాలని వారు పేర్కొంటున్నారు. కృష్ణాష్టమి రోజు తెల్లవారుజామునే మహిళలు తలస్నానం చేసి తమ వాకిలి ముందు కృష్ణపాదాలను బియ్యపు పిండితో వేస్తారు.. అలా చేస్తే చిన్నికృష్ణుడు ఆ పాదాలపై నడిచి వస్తాడని నమ్మకం. ఇక రాధాకృష్ణుల పటానికి గానీ, విగ్రహానికి గానీ, వివిధ రకాల పూలతో అలంకరించి ఆవునెయ్యితో దీపారాధన చేస్తారు. తర్వాత శ్రీకృష్ణుని అష్టోత్తర శతనామ, సహస్రనామార్చాన మొదలైనవి చేసి, కృష్ణునికి ఎంతో ఇష్టమైన వెన్న, బెల్లం కలిపిన పాలు, పిండి వంటలు మొదలైన వాటిని నివేదిస్తారు..

**ఉట్టికొట్టే సంబరం..యువతలో ఉత్సాహం:** ఉట్టికొట్టే సంబరాన్ని ఉత్తర భారతంలో దీనిని దహిహండి అని పిలుస్తారు. ఇంటింటికి వెళ్లి మట్టికుండలో పెరుగుపాలు చిల్లర డబ్బులు సేకరించి దానిని ఉట్టిలో పెట్టి ఆ తరువాత పొడవైన తాడుతో కట్టి కిందకి పైకి లాగుతూ ఉంటే ఆ ఉట్టిని పగలగొట్టడానికి వేరొకరు ప్రయత్నం చేస్తూ ఉంటారు.. మొత్తానికి ఒక్కరుగా కానీ, సమిష్టిగా కాని ఉట్టి కొట్టే వేడుకను జరుపుకుంటారు.. వసంత నీళ్లు పోస్తూ ఉంటే యువత ఉట్టి కొట్టడానికి చూపించే ఉత్సాహం అంతా ఇంతా కాదు..

**దుష్టశిక్షణ..శిష్టరక్షణ:** దుష్టులను శిక్షించడం..మంచివారిని రక్షించడం అన్న గీతోపదేశంలో మానవాళికి దిశనిర్ధేశం చేసారు కృష్ణభగవానుడు.. మహాభారత యుద్ధాన్ని ముందుండి నడిపించిన మార్గదర్శి ఆయన.. మహాభాగవతం కథలను విన్నా.. దృశ్యాలను తిలకించినా జీవితానికి సరిపడా విలువలెన్నో బోధపడతాయి.. ఆ కావ్యం ఇప్పటి పరిస్థితులకు ఒక మార్గదర్శకంగా ఉండటం కృష్ణుడి మహోన్నత వ్యక్తిత్వానికి, ఆయన లీలలకు అద్దం పడుతోంది.. ద్వాపర యుగంలో జన్మించిన కృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.. అందుకే ఆయన్ను అందరూ తమ ఇష్టదైవంగా కొలుస్తున్నారు.. వివిధ రూపాల్లో సంప్రదాయాలతో భక్తి ప్రపత్తులతో కృష్ణుడిని కొలుస్తున్న ఆయా రాష్ట్రాల వారి సంస్కృతి, సంప్రదాయలు మన భారతీయ సంస్కృతికి విలక్షణమైన అందాన్ని తెస్తాయి..

## తమిళనాడు మంత్రి ఉదయనిది స్టాలిన్.. హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి

**(తరువాయి)** సమాన దృష్టితో చుస్తానని ప్రమాణం చేసిన ఉదయనిధి ఈరోజు హిందూ మనోభావాలను దెబ్బతినేలా తీవ్రమైన వ్యాఖ్యాలు చేయడం గర్హనీయమని అన్నారు. ఈయన ఈ వ్యాఖ్యాలు చేసేటప్పుడు అదే సభలో దేవాదాయశాఖ మంత్రి కూడ పక్కనే ఉండి వారిని నివారించకపోవడం దురదృష్టకరమని వారు వాపోయారు. ఈవిషయంపై ఉదయనిధి స్టాలిన్ వెంటనే హిందూ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేకుంటే దేశవ్యాప్తంగా ఉద్యమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు. అయోధ్య భవ్యరామమందిరం వేగంగా జరుగుతుందని 2024 సంక్రాంతి తరువాత జనవరి 16 నుంచి 24 తేదిల మధ్యలో గర్భాలయంలో మూలవిరాట్ మహాప్రాణ ప్రతిష్ట కార్యక్రమం దేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులంతా గర్వించేలా ఈప్రతిష్ట కార్యక్రమం నిర్వహించబడుతుందని వారు తెలిపారు. విశ్వహిందూపరిషత్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా దేశవ్యాప్తంగా భజరంగ్‌దళ్ అధ్వర్యంలో "శౌర్య జాగరణ యాత్ర" పేరుతో యువకుల్లో దైవభక్తి, దేశ భక్తి పెంచడం యువత వ్యసనాలకు దూరంగా ఉండడానికి ప్రొత్సహించడం స్వతంత్ర్య సంగ్రామంలో తమ అసువులు బాసిన వీరులను తలుచుకొని వారితే ప్రేరణ పొందడం వంటి విషయాల కోసం ఈ యాత్ర నిర్వహించబడుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 80 శాతం గ్రామాలకు చేరుకునేలా ఈయాత్ర నిర్వహణ ఉంటుందని వారు కొనియాడారు. విశ్వహిందూ పరిషత్ స్థాపించి 60 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా నేడు కృష్ణాష్టమి నుండి 2024లో వచ్చే కృష్ణాష్టమి వరకు సంవత్సరం పాటు షష్టి శ్రీ ఉత్సవాలను దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించబోతామని సమస్త గతంగా విస్తృతస్థాయిలో కార్యకర్తల జట్లను ఏర్పాటు చేసే దిశగా ప్రయత్నాలు సాగుతాయని, ప్రస్తుతం దేశంలో ఉన్న 76 వేల కమిటీలను లక్ష కమిటీలుగా పెంచేలా యోజన చేయడం జరిగిందని అలాగే 72 లక్షల మందిగా ఉన్న కార్యకర్తలను కోటి మంది కార్యకర్తలుగా పెంచే ప్రయత్నం చేస్తామన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 4500 సేవా ప్రకల్పాలను 8 వేల సేవా ప్రకల్పాలుగా పెంచాలని దేశంలో 400 సేవా జిల్లాలను రెట్టింపు చేయాలని సంకల్పం చేశామన్నారు. రాష్ట్రంలో 40 సంవత్సరాలుగా 27 సేవా కార్యాలు ఎస్సీ, ఎస్టీలు నివసించే చోట నిర్వహిస్తామన్నారు. పాఠశాలలో 955 మంది విద్యార్థులు వసతి గృహాల్లో 55 మంది విద్యార్థులకు విశ్వహిందూ పరిషత్ సేవలను అందిస్తుందని వీటి సంఖ్యను మరింత పెంచే ప్రయత్నంలో లక్ష్యంగా తీసుకుంటామన్నారు. ఆలయాల కమిటీలో ప్రభుత్వం యొక్క జోక్యం ఎక్కువగా ఉన్నదని ఆర్థిక కుంభకోణాల్లో ఉన్నవారిని, నేరచరిత్ర కలిగిన వారిని అవినీతి అరోపణలు చేయబడిన వారిని ఎట్టి పరిస్థతుల్లో పాలకమండలి సభ్యులుగా వారిని నియమించరాదన్నారు. దేశవ్యాప్తంగా సాధు సంతులు ధర్మయాత్రల పేరుతో దీపావళి ముందు కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. హిందూ జాగరణ సమరస భావన కుటుంబం పట్ల బాధ్యత మతమార్పిడిల పట్ల జాగ్రత్త వహించడం వంటి వాటికోసం ధర్మ యాత్రలు నిర్వహిస్తారన్నారు. రాష్ట్రంలో అన్ని ఆలయాలకు పూర్తిస్వయం ప్రతిపత్తి కల్పించాలని అయా దేవాలయాల నిర్వహణను పూర్తిగా హిందూ సమాజానికి అప్పగించాలని అప్పటి వరకు ఆ ఆలయాల ఆదాయాలను హిందూ ధర్మ ప్రచారం కోసం మాత్రమే వినియోగించాలని దేవాలయాల్లో ఉద్యోగులను, వ్యాపారా సముదాయాలను హిందువులకే కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విఫరితంగా జరుగతున్న మతమార్పిడిలను అడ్డుకోవడానికి యాంటి కన్వీనర్ బిల్లు తేవాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి, కార్యదర్శి కాకర్ల రాముడు, సహకార్యదర్శి ప్రణీష్, భజరంగదళ్ కన్వీనర్ విహెచ్‌పి గోరంట్ల రమణ, కార్యదర్శి మలిగి భాను ప్రకాష్, నగర అధ్యక్షులు టిసి మద్దిలేటి తదిరతులు పాల్గొన్నారు.

## వాలంటీర్లు.. బహుపరాక్..!

**(తరువాయి)** నటించి వాలంటీర్‌ను ఫోన్ పెట్టెయమన్నాడు. ఆ తరువాత నేరుగా బాధితులకు ఫోన్ చేసి మీకు సొమ్మువచ్చేవిధంగా చేసి మీ ఒక లింకు పంపుతున్నాను ఆ లింక్‌పై క్లిక్ చేయమని చెప్పి వారి అకౌంట్‌లో ఉన్న సొమ్మును కాజేశాడు. దీంతో ఆ వాలంటీర్‌పై లబ్దిదారులు లబోదిబో మంటూన్నారు. అనాలోచితంగా వాలంటీర్ ఫోన్ ఎత్తి ఇబ్బందుల పాలవడంతో ఎటు చెప్పుకోలేక సతమతమవుతున్నారు. దీంతో అధికారులు అప్రమత్తమయి వాలంటీర్లందరికి విషయం ఫోన్ ద్వారా తెలియజేసినట్లు తెలిసింది.

## "కొలిమిగుండ్ల మండలంలో పండగపూట విషాదం .."

**(తరువాయి)** మండలంలోని గొర్విమానుపల్లె గ్రామ సమీపంలోని లొక్కిగుండం వద్ద చోటు చేసుకోగా, ట్రాక్టర్ పై అజాగ్రత్తగా ప్రయాణిస్తూ ట్రాలీ కింద పడి బాలుడు మృతి చెందిన అత్యంత విషాదకర సంఘటన మండ లంలోని అంకిరెడ్డిపల్లె గ్రామం వద్ద చోటు చేసుకుంది. దీంతో అయా గ్రామాల్లో తీవ్ర విషాదచాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే గొర్విమానుపల్లె గ్రామానికి చెందిన టి.రాజశేఖర్(27) యువకుడు గొర్విమానుపల్లె సమీపంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం లొక్కిగుండం ఆలయం వద్ద ట్రాక్టర్‌తో మట్టి తోలి, చదును చేసే పనులు చేపడుతున్నారు. అయితే మట్టి ట్రాక్టర్‌కు విద్యుత్ వయరు అడ్డు రావడంతో రాజశేఖర్ ట్రాక్టర్ పైకి ఎక్కి అడ్డుగా వున్న వయరును ఇనుప పైపు తీసుకొని పక్కకి తొలగించే ప్రయత్నం చేశాడు.అదే సమయంలో పక్కనూ వున్న ప్రధాన విద్యుత్ లైనుకు ఇనుపు పైపు తగిలింది. దీంతో తీవ్ర విద్యుషాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా రాజశేఖర్‌కు విద్యుత్‌షాక్ తగిలిన సమయంలో అక్కడే వున్న కమ్మరి కిట్టయ్య అతన్ని పట్టుకొని కాపాడే ప్రయత్నం చేశాడు. దీంతో అతనికి కూడా విద్యుత్ షాక్ తగిలి గాయాలైనట్లు ఎస్ఐ రమేష్‌రెడ్డి తెలిపారు. కేసునమోదు చేస్తున్నట్లు తెలిపారు.

**రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి :** మండలంలోని అంకిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన చిన్నకంబయ్య కుమారుడు ఆదిత్య(14) అనే బాలుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషాదకర సంఘటన చోటు చేసుకుంది. ఆదిత్య ట్రాక్టర్‌లో ఇంజన్‌కు ట్రాలీకి మధ్యలో వున్న ఇరుసుపై నిలబడి ప్రయాణం చేస్తూ కింద పడ్డాడు. దీంతో ట్రాలీ టైరు ఆదిత్యపై ఎక్కి వెళ్లడంతో తీవ్ర రక్తస్రావంతో ఆదిత్య అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో అంకిరెడ్డిపల్లె గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ఎస్ఐ రమేష్‌రెడ్డి సంఘటనను పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎక్సైజ్ కానిస్టేబుల్ అనుమానస్పద స్థితిలో మృతి

**బనగానపల్లె, సెప్టెంబర్6, ప్రభాతవార్త:**



బనగానపల్లె ఎక్సైజ్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించే ఆదాం(57)అనుమానస్పందంగా మృతి చెందారు.మృతుడిది శిరువెళ్ల మండలంలోని గోవిందపల్లె గ్రామం కాగా పట్టణంలోని స్థానిక గురెడ్డి కాంప్లెక్స్‌లో ఒక రూమ్‌లో నివాసముంటూ ఎక్సైజ్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు.కుటుంబ సభ్యులు బుధవారం ఆదాంకు ఫోన్ చేయగా ఎంతటికి లిఫ్ట్ చేయకపోవడంతో వారు బనగానపల్లెకు వచ్చి చూడగా ఆదాం విగతజీవిగా పడి ఉండడంతో వారు పోలీసులకు సమాచారం అందించారు.వెంటనే బనగానపల్లె ఎస్ఐ పి.రామిరెడ్డి తన సిబ్బందితోఘటన స్థలానికి చేరుకుని మృతికి గల కారణాలను తెలుసుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బనగానపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు.ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామిరెడ్డి తెలిపారు.

## వచ్చేది టిడిపి ప్రభుత్వమే

– చంద్రబాబు పథకాలతో ప్రజలకు భరోసా



**పెద్దకడబూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలిచేది టిడిపి ప్రభుత్వమే అని చంద్రబాబు ప్రకటించిన సంక్షేమ పథకాలు పేదప్రజలకు ఎంతో భరోసా ఇస్తాయని టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఆదేశాల మేరకు టిడిపి అధికారంలోకి వస్తే ప్రజలకు అమలు చేసే సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికీ తీసుకెళ్లడం జరుగుతుందన్నారు.వైసిపి ప్రభుత్వంపై ప్రజలు విసుగు చెందారని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిడిపి పార్టీనిగెలిపించుకునే ఒదుకు ఎదురు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడపి నేత రమాకాంత్‌రెడ్డి, బసలదొడ్డి ఈరన్న, వీరేష్‌గౌడ్, డీలర్ నరసింహులు, భద్రి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నాగుల ప్రతిష్ఠ

**చాగలమర్రి, సెప్టెంబర్6, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని పాతబస్టాండ్ సమీపంలో నాగవిగ్రహాల ప్రతిష్ఠ బుధవారం అత్యంత వైభవంగా జరిపారు.వేదపండితుల వేదమంత్రాల నడుమ ప్రతిష్ఠను జరిపారు.మహిళలు పెద్దఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు.ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యసంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ది ఐ పాఠశాల ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**ఎమ్మిగనూరు సెప్టెంబరు 6 ప్రభాతవార్త**

ఎమ్మిగనూరు పట్టణంలోని మిలీటరి కాలనీ నందు ది ఐ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు.యు యు బాబు నరేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించి గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేయడం .జరిగింది. శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలో నృత్యాలు చేస్తూ కనువిందు చేశారు.విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు తదితరలు పాల్గొన్నారు.

## పార్లమెంటులో ఎస్సీవర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

**నంద్యాల టెక్కె, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ అదేశాల మేరకు ఈనెల 18 నుంచి వారం రోజుల పాటు జరిగే పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి రాజకీయ పార్టీలు, వివిధ ప్రజాసంఘాల వారికి మాదిగ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బాయికాటి బేనర్జీ అధ్వర్యంలో రాజకీయ పార్టీల నాయకులకు వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది.ఈసందర్బంగా బాయికాటి బేనర్జీ అధ్వర్యంలో దాదాపు 100 మంది ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నంద్యాల టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ భూమా బ్రహ్మానందరెడ్డి అదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మద్దికెర కైలాస్‌కు వినతిపత్రం ఇచ్చారు. పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈవిషయాన్ని భూమా బ్రహ్మానందరెడ్డి ద్వారా టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని హామి ఇచ్చారు.

## ఘనంగా శ్రీ క్రిష్ణాష్టమి పండుగ వేడుకలు

**కోడుమూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :**

కోడుమూరు మండలంలోని ఆయా గ్రామాలలో బుధవారం శ్రీ క్రిష్ణాష్టమి పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాలలో కొలువైన శ్రీ క్రిష్ణుని దేవాలయాలల్లో ప్రజలు భక్తి శ్రద్దలతో విశేషంగా పూజలు గావించారు. అదే విధంగా మండల కేంద్రమైన కోడుమూరు పట్టణంలో కూడా క్రిష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక బిసి కాలనీలలో వెలసిన శ్రీ క్రిష్ణుని దేవాలయంలో భక్తులు భక్తి శ్రద్దలతో ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక పూజలు గావించారు. అదే విధంగా పట్టణంలోని ఆయా వీధులలో కూడా శ్రీ కృష్ణుని పర్వదినాన్ని పురస్కరించుకొని ముద్దు ముద్దుగా ఉన్న చిన్నారులను శ్రీ కృష్ణుని రూపాలను అందచందాలతో అపూరూపంగా ప్రత్యేకంగా అలంకరించి వారితో ఆట పాటలను ఆడించి పాడించి మహిళలు ఎంతో సరదాలు చేసుకొన్నారు. మరి కొంత మంది ఆయా కాలనీలల్లో చిన్నారులకు ఉట్టి కొట్టే కార్యక్రమాలను చేయించి వాటి ఆనందోత్సవాలతో పరవశించి పోయ్యారు.

## లంపి స్కిన్ వ్యాధి నిరోధక టీకాలు

**బనగానపల్లె, సెప్టెంబర్6, ప్రభాతవార్త:**

ఆవులకు లంపి స్కిన్ వ్యాధి రాకుండా ముందు జాగ్రత్తగా టీకాలు వేసుకోవాలని బనగానపల్లె పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మారుతి సకారం తెలిపారు.బుధవారం బనగానపల్లె పట్టణంలోని ఆవులకు డాక్టర్ రామ్‌కుమార్‌రెడ్డి మరియు పశువైద్య సిబ్బంది టీమ్‌లుగా ఏర్పడి లంపిస్కిన్ టీకాలు వేశారు.ఈ సందర్బంగా మారుతి సకారం మాట్లాడుతూ ముద్ద చర్మవ్యాధి సోకిన పశువుల చర్మం మీద దద్దుర్లు ఏర్పడి జ్వరంతో మేత,నీరు తీసుకోలేవని తెలిపారు.వ్యాధి లక్షణాలు కనపడిన వెంటనే పశువైద్యులు తెలియజేయాలని పాడి రైతులకు ఆయన సూచించారు.అలాగే పట్టణంలో రోడ్ల మీద తిరిగే ఆవులకు కూడా యజమానులు ప్రత్యేక చొరవ తీసుకుని లంపిస్కిన్ టీకాలు వేయించాలని తెలిపారు.పశువైద్య సిబ్బంది ఖురేసా,ముక్తియార్,శ్రీకాంత్‌రెడ్డి,డాక్టర్ బ్రహ్మానందరెడ్డి, రాఘవేం ద్రారెడ్డి,చిన్నబాబు,జయరామ్ నాయక్,నీలకంఠం,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మీ పిల్లల బంగారు భవిషత్తు బాగుండాలంటే తెలుగుదేశం పార్టిని అశీర్వదించండి

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 6, ప్రభాతవార్త**

రాక్షస పాలనతో రాష్ట్రం రావణ కాష్టములాగా కాలిపోతుందని మనదంరిని తాకట్టు పెట్టి అప్పులపాలు చేస్తున్న వైసిపి పార్టిని పారద్రోలితేనే మీ పిల్లల భవిషత్తుకు తెలుగు దేశం పార్టి బంగారు బాట వేస్తుందని బిసి ఇందరమ్మ చెప్పారు. బాబు ష్యూరిటి భవిషత్తు గ్యారెంటీ కార్యక్రమములో బాగంగా గత మూడు రోజులు బిసి ఇందిరమ్మ మండల కేంద్రమైన సంజామలల్లో పర్యటిస్తున్నారు. వర్షాన్ని కూడా లెక్క చేయకుండా రెండు రోజులు వర్షాములోనే ఇంటింటికి తిరిగితిరిగారు. అందుట బాగంగా మూడవ రోజు బుదవారము సాయంత్రము కూడా అమె సంజామల్లో పర్యటించారు. ఈసందర్బము అమె మాట్లాడుతూ ఈనాల్గు సంవత్సరాల్లో రాష్ట్రం 20 సంవత్సరాలు వెనక్కు వెల్లిందని చెప్పారు. మనందరిని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చి బటన్ నొక్కుతున్నాని ప్రజల సొమ్ము మొత్తం దోచుకుంటున్నారని చెప్పారు. వైసిప పాలనలో మహిళకు రక్షణ లేదన్నారు. అందుకే రాబోవు 2024లో తెలుగు దేశంను అదరిస్తు మన పిల్లల భవిషత్తు చంద్రబాబు గ్యారెంటీ ఇస్తున్నారని చెప్పారు. అలాగే మహిళలకు ఉచితంగా బస్సులో ప్రయాణ సౌకర్యము, ఉచితంగా ఏడాదికి మూడు సిలెండర్లు, అలాగే 18సంవత్సరాలు నిండి ప్రతి మహిళకు నెలకు రూ 1500నగదు,అలాగే తల్లి వందనము పేరుతో మన ఇంటిలో ఎంత మంది ఉన్న అందరికి ఏడాదికి రూ 15000బ్యాంకు జమ చేస్తారని చెప్పారు. అలాగే మన మనందరిని అర్థిక సంపను నలుగా తయారు చేస్తారని చెప్పారు. మన ఇంటిలో నిరుద్యోగులుంటే ఉద్యోగము వచ్చు వరకు నెలకు రూ 3000 అందించడము జరుగుతుందని చెప్పారు. ఇలా తెలుగు దేశంను అదరిస్తే మనకు బంగారు భవిషత్తు చూపిస్తారని అమె చెప్పారు.దేశానికి పల్లెలు పట్టుకొమ్మలు అలాంటి పల్లెలో నివాసముండే అన్నపెట్టి రైతులకు అండగా ఉండి ఏడాదికి రూ 20000అందించడము జరుగుతుందన్నారు. రండి మీ భవిషత్తుకు బాబు గ్యారెంటీ అంటారని అమె పిలుపు నిచ్చారు.

## పీఆర్టీయు ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానం

**బనగానపల్లె, సెప్టెంబర్6, ప్రభాతవార్త:** బనగానపల్లె మండల పీఆర్టీయు కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్బంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తి నుండి అంచెలంచెలుగా ఎదిగి భారత రాష్ట్రపతి అయినా కూడా ఉపాధ్యాయ వృత్తిని ఆయన మరవలేదని అలాంటి మహానీయుడి పుట్టిన రోజు సందర్బంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలైన ఇల్లూరుకొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న సోమశేఖర్‌రెడ్డిని,అవుకు మండలం గుండ్లశింగవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న రవికాంత్‌బాబును,ఇటీవల ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన ఎం.వి.ఎన్.ప్రసాద్‌ను,శేషాచలంరెడ్డిని అలాగే అవుకు మండలం నుండి బనగానపల్లె మండలానికి బదిలీ పై వచ్చిన భాస్కర్‌రెడ్డిని బనగానపల్లె మండల పీఆర్టీయుశాఖ అధ్యక్షులు బాలమద్దిలేటి,ప్రధాన కార్యదర్శి దస్తగిరిల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రామపుల్లారెడ్డి,రాష్ట్ర కౌన్సిలర్ ప్రసాదరెడ్డి,శ్రీనివాసరెడ్డి,ఉసేన్‌వలి,ప్రభాకర్‌రెడ్డి,అవుకు మండల బాధ్యులు లక్ష్మీనారాయణరెడ్డి,రఫి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైలు నుంచి కింద పడి వ్యక్తి మృతి

**ఆదోనిలీగల్, సెప్టెంబర్06, ప్రభాతవార్త ;**



మొలగవల్లి-నేమకల్ రైల్వే స్టేషన్‌ల మధ్య మొలగవల్లి ఆర్ఎస్ యార్డులో కి.మీ. నం.462 /26-28 వద్ద ఒక గుర్తు తెలియని వ్యక్తి రైలు నుంచి జారి కింద పడి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న రైల్వే హెచ్‌సీ శాయి సర్వేశ్వరరావు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి వయస్సు 65 సంవత్సరం ఉంటుందుని, తెల్ల అంగీ (ఫుల్ షర్ట్), తెల్లని పంచె ధరించి ఉన్నాడని, చేతికి ఇత్తడి కడియం, అంగీకి వెంకటేష్ టైలర్ ఆలూరు అని లేబిల్ ఉన్నదన్నారు. ఎర్రని మొలతాడు ధరించి ఉన్నాడని, హిందువు అని చెప్పాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించడం జరిగిందన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు స్థానిక రైల్వేస్టేషన్‌ను సంప్రదించాలన్నారు.

## సమస్యలపై ఐక్య ఉద్యమాన్ని నిర్వహిద్దాం

**పత్తికొండ, సెప్టెంబరు 6, ప్రభాతవార్త**

దళితులు ఎదుర్కొంటున్న సామాజిక,ఆర్థిక సమస్యలపై సమరశీల ఐక్య ఉద్యమాన్ని నిర్వహిద్దామని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఆనంద్‌బాబు,మండల కార్యదర్శి గిత్తరి రమేష్‌బాబులు అన్నారు. బుధవారం కామ్రేడ్ ఈశ్వర్‌రెడ్డి భవనంలో కెవిపిఎస్ మండల కమిటీ సమావేశంలో మండల అధ్యక్షుడు హోసూరు సురేంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాక దళిత,గిరిజన,మైనార్టీ వర్గాలపై,మహిళలపై కుల,మత దురహంకారపు దాడులు,దౌర్జన్యాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 73సం॥లు అయినా ఇప్పటికీ ఆర్టికల్ 13 నుండి 17 అమలు జరగడం లేదంటే అంటరానితనం పట్ల పాలకుల వైఖరి ఏ రకంగా ఉందో మనం అర్థం చేసుకోవాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దళితులపై సామాజికంగా,ఆర్థికంగా దమనకాండను కొనసాగిస్తుందన్నారు. అధికార పార్టీలలో ఉన్న దళితులంతా నాయకత్వ స్థానాల కోసం పోటీపడడం కాదని దళితుల పట్ల చూపుతున్న దమననీతికి వ్యతిరేకంగా మాట్లాడాలన్నారు. దళితుల హక్కుల రక్షణకై రాష్ట్రవ్యాప్త సామాజిక ఉద్యమాన్ని నిర్వహించాలని అందుకు అందరి సహాయ,సహకారాలు అందించాలన్నారు. ఈ నెల జరగబోయే దళిత రక్షణ యాత్ర కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో దళితులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు దేవనబండ రంగన్న,చిన్నహుల్తి ఉల్లన్న,సూర్యనారాయణ, పులిశేఖర్,గోవిందు,దూదేకొండ రంగస్వామి,పుచ్చకాయల మాడ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను జయప్రదం చేయాలి

**పత్తికొండ, సెప్టెంబరు 6, ప్రభాతవార్త**

రాష్ట్రాన్ని రక్షించండి..దేశాన్ని కాపాడండి..అంటూ సిపిఐ నిర్వహిస్తున్న బస్సుయాత్ర ముగింపు సందర్బంగా ఈ నెల 8న శుక్రవారం తిరుపతిలో జరుగుతున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి రాజాసాహెబ్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని స్థానిక చదువుల రామయ్య భవనం నందు విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని రక్షించండి..దేశాన్ని కాపాడండి..అనే నినాదంతో ఆగస్టు 17న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నందు ప్రారంభమై తిరుపతి వరకు సెప్టెంబరు 8వరకు బస్సుయాత్ర 26జిల్లాలు తిరుగుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజలకు వివరిస్తూ ఈ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కూడా ప్రైవేటు పరం చేస్తున్న విధానానికి కేంద్రాన్ని నిలదీస్తూ రాష్ట్రంలో జరుగుతున్న రివర్స్ పరిపాలన అభివృద్ధి లేని పరిపాలన ప్రజలపై భారాలు మోపుతూ అప్పుల రాష్ట్రంగా తయారు చేసిన జగన్‌మోహన్‌రెడ్డి విధానాలను ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. 8న తిరుపతిలో జరుగు బహిరంగ సభకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి ఇ రాజా,జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె రామకృష్ణ,సిపిఐ,ప్రజా సంఘాల నాయకులు పాల్గొంటారన్నారు. సిపిఐ మండల సహాయ కార్యదర్శి,సిపిఐ పట్టణ కార్యదర్శి రంగన్న,రామాంజనేయలు తదితరులున్నారు.

## వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**తుగ్గలి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన తుగ్గలి,జొన్నగిరి,రామలింగయ్యపల్లె గ్రామాల్లో త్రైత సిద్దాంత ప్రబోధా సేవా సమితి ఆద్వర్యంలో కమిటీ సభ్యులు చంద్రశేఖర్ దేవేంద్ర,సురేంద్రల సమక్షంలో మండపాలను ఏర్పాటు చేసి వాటికి పూలతోను,విద్యుత్ దీపాలతో అతిసుందరంగా అలంకారం చేసి శ్రీకృష్ణ భగవానుని విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దీంతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల సందర్భంగా ఉదయం నుంచి శ్రీకృష్ణ భగవానుడికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. ఆయా గ్రామాల్లో వైభవంగా శ్రీకష్ణ జన్మాష్టమి వేడుకలు జరిగాయి. స్వామి వారిని గ్రామాల్లో డప్పువాయిద్యాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. దీంతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణపక్షంలో 15రోజుల్లో మద్యలో అష్టమి రోజున శ్రీకృష్ణుడు జన్మించడం జరిగిందని కృష్ణుడు చెప్పిన జ్ఞానమును ఆచరించిన వాడు మోక్షంలోకి వెళ్తాడని భగవద్గీత జ్ఞానంకు వ్యతిరేకంగా జీవించిన వారు అజ్ఞానిగా ఉండి అమావాస్య చీకటిలోకి పోతాడన్నారు. చంద్రశేఖర్,వీరన్న,కరెంటు శేఖర్,విశ్వనాథ్, వెంకటేష్,చెన్నయ్య, ధనుంజయ,రాకేష్,సాయి,మహేష్,రంగస్వామి,జొన్నగిరిలో మీసాల సురేష్, చంద్రన్న, సురకత్తుల శేఖర్,చంద్ర,నబీసాహెబ్,రామకృష్ణ, అశోక్,రంగస్వామితో పాటు పలువురు పాల్గొన్నారు.

## కురుక్షేత్రం సంగ్రామం పూర్తికాకముందే అర్జునుడు చనిపోతాడు

**పత్తికొండ, సెప్టెంబరు 6, ప్రభాతవార్త**

కురుక్షేత్రం సంగ్రామం పూర్తికాకముందే అర్జునుడు చనిపోతాడని రుషులు ముందే చెబుతారని కానీ యుద్ధం చివరి వరకు అర్జునుడు ఉన్నాడని మొత్తం యుద్ధం ముగిసిపోయింది అందరిని చంపేశా అని అర్జునుడు అనగానే కృష్ణుడు అర్జునుడితో రథం కిందకు దిగు అని చెబుతాడని వెంటనే కృష్ణుడు కూడా కిందకు దిగి రథం చుట్టూ ప్రదక్షిణ చేస్తాడని వెంటనే ఆ రథం పెళపెళమని విరిగి బూడిదైపోతుంది. అప్పుడు కృష్ణుడు అర్జునుడితో ఇలా అంటాడు భీష్ముడు,ద్రోణులు,కర్ణుడు లాంటి వారు వేసిన బాణాలతో ఎప్పుడో రథం కాలిపోయిందని కానీ గురువుగా స్నేహితుడిగా నీవెంట ఉన్నా కాబట్టే కాలిన రథం కాలినట్టు నీకు కనిపించలేదంటాడు.. అదే శ్రీకృష్ణ తత్వమని పోచమిరెడ్డి మురళీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్బంగా అందరికి శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.

## ముల్లంగి,బీట్‌రూట్,క్యారెట్ పంటలతో అధిక దిగుబడి సాధించవచ్చు

**దేవనకొండ, సెప్టెంబరు 6, ప్రభాతవార్త**

ముల్లంగి,బీట్‌రూట్,క్యారెట్ వంటి పంటలతో తక్కువ సమయంలో అధిక దిగుబడి సాధించవచ్చని డిపిఎం చంద్రశేఖర్,కన్సల్టెంట్ లక్ష్మయ్య,ఎన్ఎఫ్ఎ భుజేశ్వర్,పిపిటి స్వాతిలు అన్నారు. బుధవారం మండలంలోని కప్పట్రాళ్ల గ్రామంలో వైసిపి మండల కన్వీనర్ మల్లికార్జున పొలంలో వేసిన ఏటిఎం మోటల్ పంటలను వారు పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 30రోజుల్లో ముల్లంగి,60రోజుల్లో బీట్‌రూట్,90రోజుల్లో క్యారెట్ వంటి పంటలు పండించవచ్చని ఏటిఎం మోడల్ వేసుకోవడం వల్ల తక్కువ సమయంలో అధిక దిగుబడులు రైతులు పొందవచ్చని తెలియజేశారు. అలాగే హుమయన్ భాష బీడు పొలంలో 50సెంట్లు పొలంలో డ్రాప్ ప్రూపింగ్ వేయడం జరిగిందని దీనివలన బీడు భూమి సాగు భూమిగా మార్చుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఎంటి సుధాకర్,మోడల్ మేకర్ రంగస్వామి,మెంటర్ హుమయన్ భాష,సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్‌బికె కేంద్రాల్లోని ఎరువులను సద్వినియోగం చేసుకోవాలి

**పెద్దకడబూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఆర్‌బికె కేంద్రాల్లో ఉన్న నాణ్యమైన ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అనవసరంగా బయట మార్కెట్‌లో అధిక ధరలకు ఎరువులు కొనుగోలు చేసి నష్టపోవద్దని మండల వ్యవసాయాధికారి వరప్రసాద్ తెలిపారు.బుధవారం మండల పరిధిలోని కంబదహాలు గ్రామంలో ఉన్న ఆర్‌బికె కేంద్రంలో ఉన్న ఎరువులను పరిశీలించారు.ఎరువల స్టాకు,విక్రయాల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.వ్యవసాయశాఖలో రైతులు ఒకే కంపెనీ ఎరువులు వాడకుండా అన్ని రకాల ఎరువులను వాడాలని ఒకే కంపెనీఎరువలను వాడడం వలన డిమాండ్ పెరిగి ధరలు పెరిగే అవకాశం ఉందన్నారు.దీంతో ఎరువుల ధరలు పెరగడానికి పరోక్షంగా రైతులే కారణమవుతున్నారన్నారు.ఆర్‌బికె కేంద్రాల్లో అన్ని రకాల ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలని సిబ్బందిని కోరారు.

## ఘనంగా ఉపాధ్యాయదినోత్సవ వేడుకలు

– ఉపాధ్యాయులకు,వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డికి ఘనంగా సన్మానం

**వెల్దుర్తి, సెప్టెంబర్6, ప్రభాతవార్త :** భారతరత్న భారతదేశ ప్రథమపౌరుడు డాక్టర్ సర్వేపల్లిరాధాక్రిష్ణన్ పుట్టినరోజు సందర్బంగా నిర్వహించే ఉపాధ్యాయదినోత్సవం (గురుపూజోత్సవం)ను ఉపాధ్యాయులు వెల్దుర్తి మండలంలో ఘనంగా నిర్వహించారు.వెల్దుర్తి పట్టణంలోని శాఖాగ్రంథాలయంలో గ్రంథాలయాధికారిణి కవితబాయి అధ్యక్షతన గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ తిరివీధి సాయిప్రసాద్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.గ్రంథాలయంతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో డాక్టర్.సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.గ్రంథాలయంలో శ్రీవిద్యానికేతన్ విద్యాసంస్థల యజమానులు,గురువులైన జి.రమణ,జి.హరినాథ్‌లను శాలువ, పూలమాలలతో సన్మానించారు.అదేవిధంగా శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం వేడుకలకు వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఎస్సై మాట్లాడుతూ విద్యార్థుల బడి,బాధ్యతే కాదు భవిష్యత్‌ను నిర్ణయించిన ప్రధాతలు గురువలని అన్నారు.ఈ సందర్బంగా ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డిని నిరాహకులు రమణ,హరినాథ్‌లు శాలువ,పూలమాలలతో సన్మానించారు. శ్రీ శారదవిద్యానికేతన్, శర్మాస్ యుపి స్కూల్,శ్రీ సత్యసాయి ఇఎం, పద్మవిద్యావికాస్, అమరావతి, శ్రీలక్ష్మీవిద్యానికేతన్, మహర్షి,శ్రీలక్ష్మీ సరస్వతి విద్యానికేతన్,గురుకుల,జ్యోతిబాపూలే,కెజిబివిలో గురుపూజోత్సవం వేడుకలు నిర్వహించారు.అనంతరం ఆయా పాఠశాలల ఉపాధ్యాయులను శాలువ,పూలమాలలతో సత్కరించారు.హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహ నాయుడు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖాదర్‌బాష,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధిపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు



**నంద్యాల విద్య, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వివిధ యాప్‌లు వివిధ రకాల అన్‌లైన్ యాప్‌లతో ఉపాధ్యాయులను మానసిక వేదనకు గురిచేస్తు ప్రభుత్వం వ్యవహారించే తీరు విద్యాభివృద్ధికి అటంకం కలిగిస్తుందని ఎస్టీయు రాష్ట్ర సహాధ్యక్షులు చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపాలకృష్ణలు పేర్కొన్నారు. బుధవారం ఎస్టీయు భవన్‌లో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆజామ్‌బేగ్, మౌలాలిల అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పనివత్తిడి కారణంగా ప్రతిరోజు 8 పిరియడ్‌ల వర్కులోడ్ ఉన్నా నాలుగు సంవత్సరాలుగా ఆర్ధికంగా నష్టపోయామని తెలిపారు. ఉపాధ్యాయులకు నాలుగు నెలలుగా జీతాలు రాకపోయినా మొక్కవోని విశ్వాసంతో విద్యార్థుల విద్యాభివృద్ధికి అంకితభావంతో ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. డా.సర్వేపల్లి రాధకృష్ణ జయంతి సందర్బంగా గురువులు గురుతర బాధ్యతలు గుర్తుకుతెచ్చుకోవడం జరిగింది. ఈసందర్బంగా నంద్యాల జిల్లాలోని వివిధ మండలాల నుంచి 20 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ సర్వేపల్లి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర సాంకేతిక సభ్యులు నాగేంద్రకుమార్, ప్రసాద్‌రెడ్డి, శ్రీను తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్లపై అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటు



**మిడుతూరు, సెప్టెంబర్06, ప్రభాతవార్త ;** హర్యానా రాష్ట్రంలో తమ డిమాండ్ల సాధనకై పోరాడుతున్న ఆశా వర్కర్లపై అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటని వాటిని వెంటనే తొలగించాలని ఆశావర్కర్ల యూనియన్ మండల నాయకులు నాగమణి, ఇందుమతి, వెంకటలక్ష్మిల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మండలంలోని తలముడిపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఆశావర్కర్లు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హర్యానా రాష్ట్రంలో ఆశావర్కర్లను రెగ్యులర్ చేయాలని, ఆరోగ్య భద్రత కల్పించాలని, రాజకీయ జోక్యం ఆపాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలంటూ శాంతియుతంగా సమ్మె చేస్తున్న హర్యానా రాష్ట్రానికి చెందిన ఆశావర్కర్లపై మహిళలను చూడకుండా పోలీసులు లాఠీచార్జ్ చేసి హింసించడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆశావర్కర్లకు న్యాయం చేయాలని లేదంటే ఉద్యమం ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనిత, సులోచన, నాగలక్ష్మి, సువార్తమ్మ, శారద, నానికిబాయ్, వరలక్ష్మి, ప్రభావతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా గెలుపుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలి



**దేవనకొండ, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని ఆర్టిఎస్ ట్రైనర్ వెంకన్న, తెదేపా మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్‌లు అన్నారు. బుధవారం దేవనకొండలో స్థానిక పార్టీ కార్యాలయంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమంలో భాగంగా మండల క్లస్టర్, యూనిట్ ఇంచార్జులు, బూత్ కన్వీనర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలో సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా తెదేపా పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఉచ్చీరప్ప, బడిగింజల రంగన్న, రామారావు నాయుడు, రాజశేఖర్‌గౌడ్, మల్లయ్య, మల్లెపల్లె రంగడు, టిఎన్‌ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పెద్దయ్య, వెలమకూరు సర్పంచ్ భాస్కర్, నాగేష్, రామాంజనేయులు, లక్ష్మన్న, దేవేంద్ర, క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు, బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## డోన్-పత్తికొండకు బస్సు సౌకర్యం కల్పించడం అభినందనీయం



**తుగ్గలి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** డోన్, ఓబులాపురం, ఎద్దుపెంట, గుండాల రాంకొండ, పెండేకల్ ఆర్ఎస్, మారెళ్ల, ముక్కెళ్ల గ్రామాల మీదుగా పత్తికొండకు బస్సు సౌకర్యం కల్పించడం అభినందనీయమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వీనర్ రాంకొండ వెంకటేశ్వర్లు మాదిగ అన్నారు. ఈ సందర్బంగా బుధవారం ఆయన మాట్లాడుతూ గత ఫిబ్రవరి మాసంలో జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు పెండేకల్లు ఆర్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించడం జరిగిందని ఆ సమయంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వినతిని అందచేశామన్నారు. విద్యార్థులు, ఆయా గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కొంతమంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చి వెళ్లడం జరిగిందని తెలిపారు. నాడు చేసిన కృషినే నేడు బస్సు సౌకర్యం ఫలించిందని ఆనందం వ్యక్తం చేశారు. దీంతో విద్యార్థులు, ఆయా గ్రామాల ప్రజల ఆనందానికి అవధులు లేవని సులభంగా డోన్ నుంచి పత్తికొండకు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రయాణికులు త్వరగా తమ గమ్యస్థానాలను చేరుకోవచ్చని ఇందుకు సహకరించిన అధికారులు, నాయకులకు ఆయా గ్రామాల ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చెరువులన్నీ హంద్రీనీవా ద్వారా నీళ్లు నింపాలి

**దేవనకొండ, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** మండలంలోని చెరువులన్నీ హంద్రీనీవా ద్వారా నీళ్లు నింపాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరేశఖర్, రైతుసంఘం మండల కార్యదర్శి సూరిలు అన్నారు. బుధవారం స్థానిక అయ్యప్పస్వామి దేవాలయ ఆవరణలో పాదయాత్ర కరపత్రాలు విడుదల చేశారు. దేవనకొండ మండలం నిత్యం పాలకుల నిర్లక్ష్యంకు, ప్రకృతి నిరాధారణకు గురవుతూ పిలిస్తే పలికేదిగా కరువు ఉంటుందన్నారు. మండలంలో ప్రతి ఎకరాకు నీరు ఇచ్చే అవకాశం ఉందని అయితే అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని అన్నట్లుగా పాలకుల చిత్తశుద్ధి లోపం, భాద్యతారాహిత్యం మండల రైతాంగానికి శాపంగా మారిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఏపి రైతుసంఘం ఆధ్వర్యంలో ఈ నెల 10, 11వ తేదీల్లో హంద్రీనీవాకు గుండ్లకొండ దగ్గర స్లూయిస్ ఏర్పాటు చేసి గుండ్లకొండ నుండి కోటకొండ మాచాపురం గ్రామాల వరకు సాగునీరు ఇవ్వాలనే డిమాండ్‌తో రైతుల పాదయాత్ర నిర్వహిస్తున్నామని ఈ పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు యూసుఫ్ భాష, రైతుసంఘం నాయకులు ఓంకార్, సుంకన్న, యువజన సంఘం నాయకులు మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సర్వసాధారణం

**ఆలూరు, సెప్టెంబరు 6, ప్రభా తవార్త :** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సర్వసాధారణమని ఆలూ రు సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ఆలూరు పోలీస్‌స్టేష న్‌లో ఎస్ఐగా విధులు నిర్వహి స్తున్న డాక్టర్ నాయక్ వీడ్కోలు సభను ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ డాక్టర్ నాయక్‌ను సిఐతో పాటు హొళగుంద, చిప్పగిరి ఎస్ఐలు శ్రీనివాసులు, రమేష్‌బాబు, ఆలూరు పోలీస్ సిబ్బంది శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సిఐ వెంకటేశ్వర్లు డాక్టర్ నాయక్ విధుల పట్ల ఎంతో అంకితభావంతో తమ విధులు నిర్వర్తించారన్నారు. ఆయన ఎక్కడున్నా ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ జానీవాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**నందికొట్కూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** పట్టణంలోని కాలేజి రోడ్డులో శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రభోధానంద ఆశ్రమం వారి ఆధ్వర్యంలలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ సంధర్బంగా ప్రభోధానంద ఆశ్రమ నిర్వాహాకులు మాట్లాడుతు దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ అన్న గీతోపదేశంతో మానవాళికి దిశానిర్దేశం చేసిన భగవానుడని వారు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు వి.ఆర్.శ్రీను, సచివాలయ కన్వీనర్ శ్రీను, వార్డ్ ఇన్‌చార్జ్ చింతా శ్రీను, మాజీ కౌన్సిలర్ చింతా తులసమ్మ, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ..

:- టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్‌నాయుడు

**తుగ్గలి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్‌నాయుడు అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాంపల్లి, గుడిసె గుప్పరాళ్ల, దిగువ చింతల పెండేకల్, ఎద్దులదొడ్డి గ్రామాల్లో పత్తికొండ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పాలకులు నవరత్నాల పేరుతో నాలుగున్నరేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. సైకో జగన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు గిట్టుబాటు ధర లేవని, యువత ఉన్నత చదువులు చదివి ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగులుగా ఉండిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని ఇంటికి పంపాలంటే టిడిపి పార్టీకి మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల యూనిట్ ఇంచార్జ్ ఎద్దులదొడ్డి శ్రీనివాసులుగౌడ్, ఎద్దులదొడ్డి సర్పంచ్ విజయ్, మాజీ సర్పంచ్ వీరేష్‌గౌడ్, జిజి రాళ్ల సోమశేఖర్‌గౌడ్, నునసరాళ్ల మహేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో పారిశధ్య పనులు(వార్త ప్రభావం)

:-డ్రైనేజీ కాలువలల్లో పూడికతీత పనులు

:-సర్పంచ్‌లకు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి



**మాలవల్లి(మంత్రాలయం), సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాలపల్లి గ్రామంలో బుధవారం పారిశుధ్య పనులు సర్పంచ్ సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. మాలవల్లి గ్రామంలో లోపించిన పారిశుధ్యం అనే శీర్షికన వార్త బుధవారం ప్రచురించిన సంగతి పాఠకులకు తెలిసిందే. ఈ కథనానికి స్పందించిన అధికారులు సమాచారాన్ని సర్పంచ్ దృష్టికి తెలియజేశారు. సర్పంచ్ అధ్యక్షతన గ్రామంలోని డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన చెత్త, చెదారాన్నితొలగిం చారు. కాలనీ వాసులు కూడా వ్యర్థ పదార్థాలను డ్రైనేజీ కాలువలలో పడేయకుండా ఊరిబయట వేయాలని కోరారు. గ్రామ పరిశుభ్రతకు ప్రజలు స హకరించాలని కోరారు. ప్రభుత్వం సర్పంచ్‌లకు నిధులు కేటాయిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని సర్పంచ్ తెలియజేశారు. గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణకార్మికులకు తీవ్ర అన్యాయం

**పగిడ్యాల, సెప్టంబరు 6, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుందనీ సిపిఐ మండల కార్యదర్శి అబ్దుల్ మజీద్ అన్నారు. మండలంలోని భవన నిర్మాణ కార్మికుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలో లక్షా 20వేలమంది సభ్యత్వం నమోదు చేసుకోవడంజరిగిందనీ, గుర్తింపు నమోదు చేసుకున్న రెక్కాడితేగానీ డొక్కనిండని భవన నిర్మాణ కార్మికులు ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ చట్టంలో ఉన్న జీవోలను కాలరాస్తుందన్నారు. భవన నిర్మాణ చట్టంలో ఉన్న ప్రమాదవశాస్తు మరణిస్తే రూ. 5,00000లు భీమాసౌకర్యం వుందనీసాధారణంగా మరణిస్తే రూ. 200000లు భీమాసౌకర్యం వుందన్నారు. అయితే అమలు చేయడం లేదన్నారు. అదేవిధంఆ ఇసుకను నిషేధించి భవన నిర్మాణ కార్మికులు ఉపాధిలేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి భవన నిర్మాణ కార్మికులకు రూ. 500000లు మంజూరుచేయాలనీ అబ్దుల్ మజీద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాలిమియ్య, అబ్దుల్ రహిమ్, లక్ష్మినారాయణ, వెంకటస్వామి, ముర్తుజావలి, మాభాష, ఖలీల్, మస్తాన్, షబీర్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## అద్వాన్నంగా ఉన్న రోడ్లను బాగు చేయండి

:- కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మహేంద్రనాయుడు

**దేవనకొండ, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** జిల్లాలో అద్వాన్నంగా ఉన్న రోడ్లను బాగు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మహేంద్రనాయుడు అన్నారు. బుధవారం దేవనకొండలో కాంగ్రెస్ పార్టీ ఆత్మీయుల సమావేశం స్థానిక కార్యాలయం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏపికి ప్రత్యేకహోదా రావడం ఖాయమన్నారు. హంద్రీనీవా పిల్లకాలువ పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే 108అంబులెన్స్ మండల కేంద్రంలో లేక మండల ప్రజానీకమంతా చాలా ఇబ్బందులు పడుతున్నారని, మహిళల కాన్పుల నిమిత్తం గైనిక్ డాక్టర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసులు, కాశీం, శ్రీరాములు, పరమేష్, బాబు, రవి, ఉపేంద్ర, హరి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**హొళగుంద, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందతో పాటు మండలంలోని ఎల్లార్తి, గజ్జహళ్లి, వందవాగిలి, మార్లమడికి, నెరణికి, ముద్దటమాగి, కోగిలతోట, సులువాయి, సమ్మత గేరి, హెబ్బటం తదితర గ్రామల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. బుధవారం శ్రీకృష్ణుడి దేవాలయాలకు వెళ్లి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణాష్టమి ప్రతి ఏడాది ప్రవితి సంవత్సరం శ్రావణమాసంలో కృష్ణపక్షంలో వచ్చే అష్టమి తిథి నాడు కృష్ణాష్టమి జరుపుకుంటారని భక్తులు తెలిపారు. కన్నయ్య పుట్టినరోజునే దేశవ్యాప్తంగా జన్మాష్టమి, గోకులాష్టమి, శ్రీకృష్ణ జయంతి వేడుకలు జరుపుకుంటారని ఈ పవిత్రమైన రోజున చిన్నారులను కన్నయ్య రూపంలో అలంకరించి పూజిస్తారన్నారు. ఈ వ్రతాన్ని ఆచరించిన వారి కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్ముతారన్నారు. తెలుగు పంచమి ప్రకారం సెప్టెంబరు 6న ఉదయం 7.50ని॥లకు అష్టమి తిథి ప్రారంభమైందని అదేరోజున మధ్యాహ్నం 2.30ని॥లకు రోహిని నక్షత్రం ప్రారంభమవుతుందని తెలియజేశారు. ఇదే సమయంలో రవియోగం సర్వసిద్ధియోగం ఏర్పడుతుందని భక్తులు తెలిపారు. ఈ పర్వదినాన ఉపవాస దీక్షలు ఆచరిస్తారన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**ఆలూరు, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు బుధవారం ఆలూరు మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలూరు పట్టణానికి చెందిన మునిస్వామి, బిందు ప్రియల దంపతుల 6నెలల బాలుడు ఎశ్విన్ శ్రీకృష్ణుడి వేషాధారణలో అందరిని ఆకట్టుకున్నాడు. అదేవిధంగా ఆలూరు పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మదినాష్టిమి వేడుకలు



**కోవెలకుంట్ల, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** కోవెలకుంట్ల పట్టణంలో శ్రీచార్య ప్రబోదానందస్వామి శిష్యుల నేతృత్వంలో శ్రీకృష్ణ జన్మదినాష్టి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 7గంటల నుండి రాత్రి 7గంటలకు వరకు పూజలు చేశారు. ఈకృష్ణుని జన్మ దిన వేడుకలకు అదిక సంఖ్యంలో మహిళలు పాల్గొన్నారు. స్థానిక జిసిఅర్ ఇంటి వద్ద ఉన్న బయలు స్థలముతో శ్రీకృష్ణుని విగ్రహమును ఏర్పాటు చేసిన ప్రబోదానంద స్వామి సూక్తులు కూడా ఏర్పాటు చేయడము వాటిని భక్తులకు నెమరు వేసుకున్నారు. ఈవేడుకలు ఈ నెల 14వ తేది వరకు నిర్వహించనున్నట్లు ప్రబోదానందస్వామి భక్తులో ఒకరైన బ్రహ్మం చెప్పారు.

## తమిళనాడు సీఎం తనయుడు దిష్టిబోమ్మను దహనం చేసిన -వీహెచ్‌పీ సభ్యులు



**గోనెగండ్ల సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** తమిళనాడు ముఖ్యమంత్రి కుమారుడు ఉదయ్ నిధి సనాతన ధర్మాంపై అనుచిత వ్యాఖలు చేసినందుకు మండల కేంద్రమైన గోనెగండ్లలోని వీహెచ్‌పి సభ్యులు, సనాతన ధర్మ పరిరక్షణ సభ్యులు గంజహళ్ళి క్రాస్ రోడ్డు నుండి నినాదలతో బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి ఉదయ్ నిధి దిష్టిబోమ్మను దహనం చేశారు. ఈసందర్బంగా బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గద్వాల రవినాయుడు, వీహెచ్‌పి జిల్లా కార్యదర్శి మహేష్, ఓబీసి మోర్చ మండల అధ్యక్షుడు మునిస్వామిగౌడ్ మాట్లాడుతూ తమిళనాడు ముఖ్యమంత్రి కుమారుడు ఉదయ్ నిధి దేశ ప్రజలకు వెంటనే క్షమపణలు చెప్పి, తన వ్యాఖలు వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశ వ్యాప్తంగా ధర్నాలు చెపడుతామని అన్నారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఉదయ్‌నిధి పై పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ శంకర్, కర్నూలు మురళి, ఈరన్న, బజరి, కులుమాల రెడ్డి, హెచ్ కైరవాడి మల్లి, బీముడు, పోనాకలదిన్నె వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితిపై ఏకాభిప్రాయం



**కర్నూలు విద్య, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** కర్నూలు నగరం నందు గణేష్ మహోత్సవ కేంద్ర సమితి వారు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా సెప్టెంబరు 18 సోమవారం తదియతో కూడిన చవితి నాడు వినాయక చవితి అచరించాలని పండితులు స్పష్టం చేశారు. మధ్యాహ్న వ్యాప్తి ఉన్న చవితి వినాయక వ్రతం అచరించడం శ్రేయోదాయకమని పండితులు ఏకకంఠంతో సెప్టెంబరు 18 సోమవారం నాడే అచరించాలని తెలియజేశారు. కాలమాధవీయం, దర్మసింధు, వ్రతం నిర్ణయ చిద్రిక లాంటి అనేక గ్రంధాలు వినాయక వ్రత నిర్ణయంలో ఇదే అభిప్రాయం చెబుతున్నాయని ధృవీకరించారు. ఈసదస్సులో బ్రహ్మశ్రీ మామిళ్ళపల్లి చంద్రశేఖర శాస్త్రి, బ్రహ్మ శ్రీ గూడా వెంకట చలపతిశర్మ, ఇంద్రకంటి నాగేంద్రశర్మ, గూడా భరత్ శర్మ, విజయ్‌కుమార్ శర్మ, రాజేష్ శర్మ, రామశర్మ దీక్షిత్‌శర్మ తదితరులు పాల్గొన్నారు. గణేష్ కేంద్ర సమితి ప్రతినిధులు నాగఫణి శాస్త్రి, నరసింహవర్మ, రంగస్వామి, ప్రభాకర్ శర్మలు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిష్ణాష్టమి వేడుకలు



**వెల్దుర్తి, సెప్టెంబర్6, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని పద్మవిద్యావికాస్ పాఠశాలలో కరస్పాండెంట్ బడేసాహెబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయదినోత్సవం, క్రిష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. డాక్టర్. సర్వేపల్లి రాధాక్రిష్ణన్ చిత్రపటానికి ఆయన ఉపాధ్యాయులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాలలో క్రిష్ణులు, గోపికల వేషధారణలో విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని అలరించాయి. గతంలో ఇదే పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులను శాలువ, పూలమాలలతో సన్మానించారు. అదేవిధంగా శ్రీశారదావిద్యానికేతన్ పాఠశాలలో కరస్పాండెంట్ జలప్రతాప్, హెచ్ఎం కాత్యాయినీల ఆధ్వర్యంలో క్రిష్ణాష్టమి వేడుకలు విద్యార్థుల నడుమ నిర్వహించారు.

## మాతాశిశు సంరక్షణపై జిల్లా వైద్యాధికారుల సమావేశం

**నంద్యాల హాస్పటల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా.ఆర్ వెంకటరమణ అధ్వర్యంలో బుధవారం నంద్యాల మాతాశిశు సంరక్షణ బ్లాక్ నంద్యాల నందు జిల్లాలోని వైద్యాధికారుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో కుటుంబ వైద్య విధానంపై సిబ్బందిని ప్రతి ఆరోగ్యకేంద్రానికి సర్దుబాటు చేసి మ్యాపింగ్ చేయడం జరిగింది. ఆరోగ్యకేంద్రాల్లో ప్రసవాలపై చర్చించడం, మాతృమరణాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, సీజనల్ వ్యాధులు ప్రభలకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలిసిందిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వైద్యులను ఆదేశించారు. అలాగే అసంక్రమణ మరియు సంక్రమణ వ్యాధులపై జరిగే సర్వే కార్యక్రమం సమీక్షించారు. ఎఫ్ఆర్ఎస్ హాజరు విధిగా పాటించాలని విధి విధానాలపై చర్చించి, రక్తహీనత నిర్మూలన, చిన్నపిల్లల ఫోర్ డి పై స్కూల్ హెల్త్ కార్యక్రమంపై సమీక్షించడం జరిగింది. సమావేశానికి పరిపాలన అధికారి డా.చంద్రశేఖర్, కుటుంబ వైద్యవిధాన నోడల్ అఫీసర్ డా.జగదీష్‌రెడ్డి, డా.శ్రీమంత్, డా.కాంతారావు, జిల్లాలోని ఆరోగ్యకేంద్ర వైద్యులు పాల్గొన్నారు.

## ఇష్టం వచ్చినట్లు వ్యాపారాలు చేస్తే హోల్‌సెల్ వ్యాపారులపై చర్యలు

-ప్రభాతవార్తకు స్పందన -చెక్‌పోస్టు వద్ద యూరియా లారీలు తనిఖీకి ప్రత్యేక బృందం

- యూరియాకు, 20-20-0-13కు ఎటువంటి లింకులు పెట్టకూడదు

-జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు వెల్లడి

**నంద్యాల సిటి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలో హోల్‌సెల్ వ్యాపారులు తమ ఇష్టం వచ్చినట్ల ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు తెలిపారు. బుధవారం పంథా మార్చుకున్న హోల్‌సెల్ వ్యాపారులు అనే శీర్షికతో యూరియా వ్యాపారంలో జరుగుతున్న అక్రమాల గురించి ప్రభాతవార్త రైతుల సమస్యను వెలుగులోకి తెచ్చింది. దీంతో జిల్లా కలెక్టరు అదేశాల మేరకు జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు అధ్వర్యంలో ఎడిఏ సుధాకర్, నంద్యాల ఏఓ ప్రసాద్‌రావు అధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా హోల్‌సెల్ వ్యాపారుల కంప్యూటర్లను పరిశీలించారు. వచ్చిన స్టాక్ కంప్యూటర్‌లోని అంతర్జాలంలో నమోదుచేశారా లేదా అని పరిశీలించారు. ఈసందర్బంగా డిఏఓ మోహన్‌రావు మాట్లాడుతూ ప్లాంట్‌ల నుండి నేరుగా యూరియాను దిగుమతి చేసుకోవడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ఇందుకోసం పోలీస్, రవాణా శాఖ, వ్యవసాయశాఖ అధ్వర్యంలో చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం యూరియాకు ఎటువంటి కాంప్లెక్స్ ఎరువులు అటాచ్‌మెంట్ లేకుండా ఇవ్వాలని తెలిపారు. ఏవరైనా హోల్‌సెల్ వ్యాపారులు యూరియా కావాలంటే 20-20-0-13 తీసుకోవాలని రిటైల్ వ్యాపారులకు కండిషన్లు పెడితే తమకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని తెలిపారు. అంతేకాక ప్రతి రైతు భరోసా కేంద్రంలో యూరియా రైతులకు అందుబాటులో ఉంచామని డిఏఓ మోహన్‌రావు తెలిపారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్దిస్తుంది

**కర్నూలు న్యూసిటి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** క్రమం తప్పకుండా యోగా సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యం సిద్దిస్తుందని జిల్లా యోగా సంఘం చైర్మన్ శ్రీధర్‌రెడ్డి అధ్యక్షులు లక్ష్మీకాంతరెడ్డిలు అన్నారు. బుధవారం కర్నూలు అవుట్‌డోర్ స్టేడియంలో జిల్లా యోగా సంఘం అధ్వర్యంలో 48వ రాష్ట్రస్థాయి యోగాసనా పోటీల సందర్బంగా లోగోను అవిష్కరించారు. ఈసందర్బంగా జిల్లా యోగా సంఘం చైర్మన్ శ్రీధర్, అధ్యక్షులు లక్ష్మీకాంత్‌రెడ్డిలు మాట్లాడుతూ ఈనెల 9వతేది నుంచి 10వ తేది వరకు కర్నూలు డిఎస్ఏ ఇండోర్ స్టేడియం నందు రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తున్నామని పోటీల విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి 11 జిల్లాల నుంచి సుమారు 450 మంది క్రీడాకారులు 100 మందికిపైగా న్యాయనిర్ణేతలు టెక్నికల్ అఫిషియల్ ఈపోటీల్లో పాల్గొంటున్నారని వారికి ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అనంతరం జిల్లా క్రీడాశాఖ సిఇఓ రమణ మాట్లాడుతూ జిల్లా క్రీడాశాఖ తరుపున పోటీలకు సహకరిస్తామన్నారు. కార్పొరేటర్ శ్వేతారెడ్డి, శ్రీలక్ష్మీ వెంకటేశ్వర రైస్ మిల్ ఓనర్ భాస్కర్‌రెడ్డిలు మాట్లాడుతూ పోటీల విజయవంతానికి తమవంతు ఆర్థికచేయూత అందజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా యోగ సంఘం సెక్రెటరీ అవినాష్ శెట్టి, ఉపాధ్యక్షులు డా.రమేష్, లోకేష్, కోశాధికారి ఈశ్వర్ నాయుడు, సంయుక్త కార్యదర్శి విజయ్‌కుమార్ గంగాధర్, శశిధర్, సాయిలు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమమే లయన్స్‌క్లబ్ ధ్యేయం

-దివ్యాంగులకు ఉచితంగా మందులు పంపిణి



**నంద్యాల, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** దివ్యాంగులు కూడ సమాజంలో ఒక భాగమేనని వారు అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉన్నారని నేటి అధునిక సమాజంలో దివ్యాంగులు అన్నిరంగాల్లో ముందుండారని లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పి వెంకట సుధాకర్‌రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డా.రవికృష్ణ పేర్కొన్నారు. మదర్ థెరిసా ప్రపంచ చారిటి దినోత్సవం సందర్భంగా లయన్స్‌క్లబ్ సీనియర్ సభ్యుడు రవిప్రకాష్ దివ్యాగుల సంక్షేమ సంఘానికి రూ.8 వేలు విరాళంఇచ్చారు. ఈ విరాళంతో దీర్ఘకాలిక జబ్బులతో ప్రతిరోజు మందులు వాడాల్సిన వారికి కొనుగోలు చేసి ఉచితంగా పంపిణి చేశారు. దివ్యాం గులకు రావాల్సిన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం తరుపున ఇప్పించేందుకు కృషిచేస్తున్నామని పేర్కొన్నారు. దీర్ఘకాలిక జబ్బులకు దివ్యాంగులకు మందులను ఉచితంగా అందజేయడంతో పాటు వారికి ఆరోగ్య పరీక్షలు కూడ నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి సోమేసుల నాగరాజు, కోశాధికారి మామిళ్ళ నాగరాజు, చంద్రమోహన్, రమణయ్య, మేడా చంద్రశేఖర్, సుబ్బారెడ్డి, దివ్యాంగులు పాల్గొన్నారు.

# చెరువులో నీరు ఫుల్

## - పంటల సాగుకు నీరు వదలరటా ?





**కోవెలకుంట్ల, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** పూర్వము రాజులు చెరువులు, తటాకాలు త్రవ్వించి ప్రజలను పంటలు సాగు సహకరించి వారి నుండి పన్నులు వసూలు చేసేవారు అలాగే నేటి ప్రభుత్వాలు కూడా చెరువుఅభివృద్ధి చేస్తు దాని కింద భూములున్న రైతుల నుండి పన్నువసూలు చేస్తు చెరువుల అభివృద్ధి కోసం నిరంతరము శ్రమిస్తుంది. చెరువు లోపల పూడిక తీయడానికి ఉపాది నిదులతో పాటు నాబార్డు నిదులను కూడా ఖర్చు చేస్తు రైతులకు చేయూత ఇస్తున్నది. కాని ఇక్కడి చెరువులో పుస్కలంగా నీరు నిల్వ ఉన్న కూడా వరి సాగు చేసుకోవడానికి వీలు లేకుండా పోయింది. దీనికి కారకులు ఎవరు? అనేది ఇక్కడ అంతు చిక్కని ప్రశ్న. వివరాలోకి వెల్లితే ఉయ్యాలవాడ, మండలంలోని మాయలూరు గోవిందపల్లె పరిదిలో చాలా కాలం క్రితము చెరువును నిర్మాణము చేపట్టారు. దీని కింద మాయలూరు, రూపగుడి, గోవిందపల్లె గ్రామాలకు చెందిన 350 ఎకరాలు వరి సాగు చేస్తున్నారు. ప్రారంభము నుండి చెరువు ద్వారా మూడు గ్రామాల రైతులు పంటు పండించుకున్నారు. అయితే గత నాల్గు సంవత్సరాలు నుండి చెరువలో నీరు ఫుల్‌గా ఉన్న కూడా కింద నీరు వదలడానికి వీలు లేకుండా పోయింది. ఇదే మంటే పంట కాలువలు లేవని సాకు చూపిస్తున్నట్లు సమాచారము. అలాగే గోవిందపల్లె పరిదిలో చెరువు చాలా వరకు కబ్జా అయిందనే వాదన వినిపిస్తుంది. ఎవరైన విచారనకు వచ్చిన సమయంలో మాత్రమే అక్రమణదారులు మిన్నకుంటున్నట్లు సమాచారము అనంతము వారి పని వారిదే అనే రీతిలో తయారు అవుతన్నట్లు తెలుస్తోంది. గత నాల్గు సంవత్సలుగా 350 ఎకరాల్లో వరి సాగు నిలిచి పోయింది. గత ఏడాది నాబార్డు ద్వారా నిదులు మంజూరు కావడముతో అర కొరగా నిదులు వ్యయం చేశారు. దీనితో నాబార్డు ప్రతినిదులు వచ్చి అడిగిన కూడా ఎలాంటి సమాదానము లేదు. దీనితో వారు మిగతానిదులు నిలిపి వేసినట్లు సమాచారము. ముఖ్యంగా ఈ చెరువు కింద 10 మంది లోపాలమే పెద్ద రైతులన్నది మిగతా వారంతి మద్యతరగతి, దళితల రైతులు ఉన్నారు. కేవలము కొందని స్వార్థము కోసం చెరువు నుండి నీటి విదులు చేయడము లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. అసలు ఎందుకు చెరువు నుండి నీరు విడుదల కాకుండా అపి వేశారనే ప్రశ్నలకు జవాబులు దొరకడము లేదు. ముఖ్యంగా రైతుల మద్య ఐకమత్యము లేదనే వాదనలు ఉన్నాయి. అయిన కొందరి అనైక్యత వల్ల పేద మద్యతరగతి రైతులు ఇబ్బందులు పడుతున్నారే వాదనలు ఉన్నాయి. ప్రస్తుతము చెరువులు నీరు ఫుల్‌గా ఉన్నాయి ఈసారి అయిన చెరువులోని నీటి వదలితే తాము వరి పంట సాగు చేసుకుంటామని రైతులు వాపోతున్నారు. నీటి వసతి లేక ఎంతో మంది రైతులు మెట్ట పంటులు సాగు చేసుకుంటుంటే ఇక్కడి నీరు ఉన్న కూడా మెట్ట పంటు సాగు చేసుకుంటున్నామని రైతులు అంటున్నారు.

## కాలనీ అభివృద్ధి నా లక్ష్యం
## కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్



**ఆదోని, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** ఖాజీ గడ్డ ఏరియాలో వర్షపు నీళ్లవలన బావి నిండడంతో ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, యువ నాయకులు జయమనోజ్‌రెడ్డి సహకారంతో సంబంధిత అధికారి కమీషనర్ మాట్లాడి వెంటనే స్పందించిన అధికారులు జెసిబితో నీళ్ల వెల్లడానికి కచ్చా కాలువ చేయించడం జరిగింది. కాలనీలో ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే వెనువెంటనే పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని కౌన్సిలర్ ఫయాజ్ తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించడానికి కృషిచేసిన వైకాపా నాయకులకు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణాష్టమిలో
## కనువిందు చేస్తున్న కవలలు



**మిడుతూరు, సెప్టెంబర్06, ప్రభాతవార్త ;** శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అనగానే ఉట్టీలు పగలగొట్టడం, చిన్నారులకు శ్రీకృష్ణుని వేషాలంకరణ చేసి తల్లిదండ్రులు సంబరపడడం ఈ పండగ నాడు ప్రత్యేకత. అందులో భాగంగా చిన్నారులకు శ్రీకృష్ణుని వేషంలో తమ పిల్లలను అలంకరించి చేతిలో పిల్లనగ్రోవి పెట్టి నోటికి వెన్న పూసి పండగలు చేసుకోవడం దాదాపు ప్రతి ఇంటిలో వేడుకగా మారింది. అదేవిధంగా మండలకేంద్రమైన మిడుతూరుకు చెందిన బన్నూరు చంద్రారెడ్డి మనవరాలు అయిన కవలలు తులసి, జయతులసిలకు శ్రీకృష్ణుని వేషధారణ వేసి సంబరం చేసుకున్నారు. పండగ పర్వదినం సందర్భంగా దేవాలయాల్లో శ్రీకృష్ణుని విగ్రహానికి ప్రత్యేక అలంకారం చేసి, ప్రత్యేక పూజలు చేసి భక్తులు భగవంతుని ఆశీస్సులు పొందారు.

## నీటమునిగిన కుటుంబాలకు
## నష్టపరిహారం ఇవ్వాలి



**ఆదోని, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రశాంత్‌నగర్ కాలనీలో నీట మునిగిన కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని జనసేన నాయకులు పులిరాజు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రశాంత్‌నగర్ కాలనీలో భారీ వర్షాలు రావటంతో ఇళ్లలోకి వర్షపునీరు చేరి స్థానిక ప్రజలు అవస్థలు పడుతున్నార న్నారు. ఇక్కడుండేటువంటి ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రశాంత్ నగర్‌లో సమస్యలు పరిష్కారం చేయండని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదన్నారు. ప్రశాంత్‌నగర్‌లో సమస్యలు పరిష్కారం చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. వైసిపి ప్రభుత్వం అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటుందని అభివృద్ధి అంటే ఇదేనా..అని ప్రశ్నించారు. ప్రశాంత్‌నగర్ ప్రజానీకానికి ఎమ్మెల్యే సాయి ప్రసాద్‌రెడ్డి సమా ధానం చెప్పాలన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజలు ఓటుతో బుద్ధిచె ప్పాలన్నారు. 2024ఎన్నికల్లో జనసేన అధికారంలోకి వస్తే ప్రశాంత్‌నగర్ సమస్యలతో పాటు నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసైని కులు గోపాల్, గోవిందు, జెసిబి వీరేష్, బుగ్గప్ప, మౌనేష్, భాషలు అన్నారు.

# గంజహాళ్ళి గ్రామంలో బాబు షూరిటీ-భవిశత్తుకు గ్యారెంటీ

## - మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి



**గోనెగండ్ల సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** గంజహాళ్ళి, అయ్యకొండ గ్రామాలలో బాబు షూరిటీ-భవిశత్తుకు గ్యారెంటీ సూపర్ సిక్స్ కార్యక్రమం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. బీవీ జయనాగేశ్వరరెడ్డి. జాతీయ టీడీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గోనెగండ్ల మండల పరిధిలోని గంజహాళ్ళి గ్రామంలో రాత్రి భస చేశారు. పార్టీ జెండాను ఎగురు వేశారు. బుధవారం గ్రామంలో ఆయన పర్యటించారు. రైతులతో కలిసి సమావేశం నిర్వహించి వైసీపీ ప్రభుత్వంలో రైతులు ఎదుర్కొంటున్న యూరియా ధరలు, కల్తి విత్తనాలు, పంట నష్టపరిహారం, క్రాప్ ఇన్సూరెన్స్, సాగునీరు, గిట్టుబాటు ధరలు తదితర సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే టీడీపీ పార్టీ ప్రవేశపెట్టిన బాబు షూరిటీ-భవిశత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా రైతులకు చేయూ మేలు గురించి గ్రామ రైతులకు వివరించారు. అలాగే గ్రామంలో యువతతో సమావేశం నిర్వహించిన అనంతరం వారితో ఆయన మాట్లాడుతూ అధికార వైసీపీ పార్టీ హయంలో నిరుద్యోగ, ఉపాధిలేక ఇబ్బంది పడుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. టీడీపీ పార్టీ ప్రవేశపెట్టిన బాబు షూరిటీ- భవిశత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో గల నిరుద్యోగులకు ఎటువంటి ప్రయోజనాలు కల్పించనున్నారో క్షుణంగా వివరించారు. అనంతరం అయ్యకొండ గ్రామానికి చెరుకొని పార్టీ జెండాను ఎగురవేశారు..గ్రామ ప్రధాన కూడళ్లలో ప్రజల నేద్దేశించి బీవీ ప్రసంగిస్తూ సీఎం జగన్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధిలో దేశంలోని అన్ని రాష్ట్రల కంటే వెనక పడి పోయిందని తెలిపారు. రాష్ట్రంకు కొత్తగా పరిశ్రమలు రాక పోగ ఉన్న పరిశ్రమలు కూడా తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రలకు వలస పోతున్నాయని అన్నారు. రాష్ట్రంలో పాలన ఉన్నదా లేదా అనే విధంగా తయారైందని రైతులకు ఇంతవరకు ఏ లాంటి మేలు చేసే పని చేయలేదని వైసీపీ ప్రభుత్వం రైతు వ్యతిరేఖ ప్రభుత్వంగా మారిందన్నారు. ఇక 2024 ఎన్నికలలో వైసీపీ కి వ్యతిరేఖంగా ఓటు వేసి టీడీపీని గెలిపించాలరని కోరారు. నిత్యవసర వస్తువులు పెట్రోల్, డీజిల్, ధరలు పెంచడమే గాక కరెంట్ బిల్లులు, బస్‌చార్జీలు పెంచడం దారుణం అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఏడాదికి మూడు సిలిండర్‌లు ఉచితంగా ఇస్తామన్నారు. మహిళలకు బస్సు లో ఉచిత ప్రయాణం, 18 ఏళ్ల దాటిన మహిళలకు నెలకు రూ. 1500, నిరుద్యోగులకు నెలకు రూ. 3000ప్రతి గ్రామనికి తాగునీటి సమస్య లేకుండా చూస్తామని టీడీపీ హామీ ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్, ప్రధాన కార్యదిర్శ తిరుపతయ్యనాయుడు, గంజహాళ్లి వెంకటకృష్ణమనాయుడు, సుధాకర్, నూరఅహ్మద్, భారతం రహంతుల్లా, రాంపురం రఫీ, ఫకృద్దిన్, చిన్ననేలటూరు నాగన్న, కులుమాల రాముడు, రమేష్‌నాయుడు, బేతాళ బడేసాహెబ్, కొత్తింటి ఫకృద్దిన్, తదితరులు పాల్గొన్నారు

## వార్తకు స్పందన...
## వర్షపు నీటిని తరలించారు



**మిడుతూరు, సెప్టెంబర్06, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన మిడుతూరు బస్టాండు ఆవరణలో నిల్వ చేరిన వర్షపునీటిని తలరించి ప్రజలకు ఇబ్బంది లేకుండా గ్రామ సర్పంచ్ జయలక్ష్మమ్మ చర్యలు తీసుకున్నారు. బుధవారం సార్... ఒక సారి ఇటు చూడరూ.. అని బస్టాండు ఆవరణలో నిల్వ చేరిన వర్షపునీరు వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారనే శీర్షికన వార్త దినపత్రికలో ప్రచురితమయ్యింది. అయితే బుధవారం గ్రామ సర్పంచ్ స్పందించి కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి నిల్వ చేరిన వర్షపునీరు ముందుకు తరలిపోయేలా చర్యలు తీసుకున్నారు. దీంతో బస్టాండు ఆవరణలో వాహనాల రాకపోకలకు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా సమస్య పరిష్కారమయ్యింది.

## రాములమ్మను పరామర్శించిన
## ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



**గూడూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** గూడూరు మండలం గుడిపాడు గ్రామ వైసీపీ నాయకుడు దుబాయి శ్రీను భార్య రాములమ్మకు కడుపునొప్పితో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను బుధవారం కోడుమూరు శాసన సభ్యుడు డాక్టర్ సుధాకర్ పరామర్శించారు. రాములమ్మ గత రెండు రోజుల నుంచి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆసుపత్రికి వెళ్లి దుబాయి శ్రీను కలిసి చికిత్స పొందుతున్న భార్య రాములమ్మను చూసి వెంటనే ఈమెకు మెరుగైన వైద్యం అందించాలని అక్కడి వైద్య నిపుణులను ఆదేశించారు. రాములమ్మ పూర్తిగా కోలుకునే వరకు వైద్యంను అందించే విధంగా చర్యలు తీసుకుంటానని ఆమె కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

## యువగళం పాదయాత్రలో రాళ్ళదాడి..
## వైసీపీ నాయకుల దిగజారుడు తనానికి పరకాష్ట



**నంద్యాల టెక్కె, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం యువత భవిష్యత్తు కోసం టిడిపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో వైసీపీ ఎమ్మెల్యే అధ్వర్యంలో కిరాయి గుండాలను పంపి లోకేష్‌పాదయాత్రపై రాళ్ళదాడి చేయడం వారి దిగజారుడు తనానికి పరకాష్ట అని టిడిపి పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలాన ముస్తాక్ అహమ్మద్ పేర్కొన్నారు. బుధవారం నంద్యాల టిడిపి కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. యువగళంలోని పాదయాత్రలో పాల్గొని టీమ్‌లను పట్టుకొని కొట్టడం, రాళ్ళు వేయడం ఇది రాజ్యాంగ విరుద్ధమని తెలిపారు. జగన్ పాదయాత్ర చేసే సమయంలో మేం ఇలాగే చేసి ఉంటే నీవు ముఖ్యమంత్రివి అయ్యేవాడివా అంటూ ప్రశ్నించారు. ఈదాడిపై రాష్ట్ర ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని వచ్చే ఎన్నికల్లో ప్రజలే మీకు బుద్ధిచెబుతారని పేర్కొన్నారు. ఈనెల 8న రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఉంటుందని తెలిపారు. సాయంత్రం 5 గంటలకు గాంధీచౌక్‌లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామని దీనిని జయప్రదం చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పోవాలి జగన్, రావాలి బాబు అని కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నంద్యాల పట్టణ అధ్యక్షులు మనియార్ ఖలీల్, టిడిపి ఫ్లోర్ లీడర్ మాబువలి, కౌన్సిలర్ నాగార్జున, నూర్‌బాష, అబ్దుల్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## 'వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు ..'



**కొలిమిగుండ్ల, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** హిందువుల అరాధ్యదైవం, భగవద్గీత ప్రదాత శ్రీకృష్ణుడి జయంతి వేడుకలను మండలంలోని వివిధ గ్రామాలలో భక్తులు బుధవారం వైభవంగా నిర్వహించారు. మండలంలోని కొలిమిగుండ్ల, మీర్జాపురం, నాయినిపల్లె గ్రామలలో ఇందూ జ్ఞాన వేదిక (త్రైతసిద్ధాంతం), ప్రబోధా సేవాసమితి వారి అధ్వర్యంలో మీర్జాపురం వాల్మికి అలయం ముందు ప్రతిష్టించిన శ్రీకృష్ణుడి ప్రతిమకు ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. పలువురు గ్రామపెద్దలు, భక్తులు పూజల్లో పాల్గొన్నారు. వారం రోజుల పాటు శ్రీకృష్ణుడి ప్రతిమకు పూజలు నిర్వహించి, అనంతరం గ్రామోత్సవం కార్యక్రమంతో వేడుకలు ముగుస్తామని సభ్యులు రామక్రిష్ణారెడ్డి, హుస్సేన్ నాయుడు తెలిపారు. మీర్జాపురం గ్రామంలో ఈనెల 11న, కొలిమిగుండ్లలో ఈనెల 15న శ్రీకృష్ణుడి ప్రతిమను గ్రామ పుర వీధులగుండా గ్రామోత్సవాన్ని నిర్వహించనున్నట్లు త్రైతసిద్ధాంత సభ్యులు తెలిపారు. అదేవిధంగా మండలంలోని నాయినిపల్లె, కొలిమిగుండ్ల గ్రామాల్లో శ్రీకృష్ణుడి ప్రతిమకు పూజలు నిర్వహించారు. నాయినిపల్లె గ్రామంలో శ్రీకృష్ణుడు ప్రతిమను త్రైత సిద్ధాంతం సభ్యులు వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంత సభ్యులు మీర్జాపురం రామక్రిష్ణారెడ్డి, పిఎంహెచ్. నాయుడు, బాలు, బాబు, హరి, భూపాల్, రవి పలువురు భక్తులు పాల్గొన్నారు.

**బెలుం గ్రామంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు:-** మండలంలోని బెలుం గ్రామంలో వెలసిన శ్రీకృష్ణ దేవాలయంలో స్వామి వారి జన్మాష్టమి వేడుకలను వైభంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు బాచం వెంకటశివారెడ్డి, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి, భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలుగు పండిట్ వైవిఎస్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో గీతా పారాయణం కార్యక్రమం నిర్వహించారు. మరోవైపు విద్యార్థులచే నృత్య ప్రదర్శనలు, చిన్ని క్రిష్ణుడి వేషాధారణలు, కోలాట ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## అమృతవనం కోసం మట్టి సేకరణ



**ఆదోనిటౌన్, సెప్టెంబర్06, ప్రభాతవార్త ;** ఢిల్లీలో నిర్మించే అమృతవనం కోసం ఇంటింఇ నుంచి మట్టి సేకరణ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు ఆదోని పట్టణంలో బుధవారం మేరా మట్టి మేరా దేశ్ అనే కార్యక్రమాన్ని ఇన్‌చార్జి దేవేంద్రకుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు మలేకర్ శ్రీనివాసులు, బీజేపీ జిల్లా కార్యదర్శి నాగరాజుగౌడ్‌లు మాట్లాడుతూ దేశ ఐక్యతను ప్రతిబింబించే విధంగా దేశ రాజధానిలో దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా అమృత వనంను నిర్మించాలని ప్రధాని మోదీ సంకల్పించడం జరిగిందన్నారు. దేశంలోని నలుమూలల నుంచి ప్రతి గడపగడప నుంచి మట్టి సేకరణ చేసి ఆ అమృతవనం నిర్మాణం జరుగుతుందన్నారు. ఆదోని అసెంబ్లీ నుంచి కూడా ప్రతి గడప నుంచి కూడా చిటికెడు మట్టి సేకరణ చేయనున్నట్లు తెలిపారు. దేశం మీద స్వాభిమానం, అభిమానం, గౌరవం పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు మహాదేవ్, ప్రధాన కార్యదర్శి ఉరుకుందగౌడ్, బాలాజీ పాల్గొన్నారు. టి

## ఓటర్ నమోదుపై ఇంటింటికి
## తిరిగిన తాహాశీల్దార్

**గూడూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గూడూరు పట్టణంలో బుధవారం తాహాశీల్దార్ వెంకటరమణ ఓటర్ నమోదు కార్యక్రమంపై ఇంటింటికి తిరిగారు. పట్టణంలో ఓటర్ల నమోదు, తొలగింపు, రెండు చోట్ల ఉన్న ఓటర్లను గుర్తించి వాటిని వెంటనే తొలగించాలని ఇక్కడి బిల్వోలకు తాహాశీల్దార్ ప్రత్యేకంగా ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇప్పటికి వరకు 250 ఓట్లను తొలగించిన వాటిపై కూడా తాహాశీల్దార్ ఇంటింటికి తిరిగి పరిశీలన చేశారు. 18 సంవత్సవరాలు నిండిన యువతి, యువకులు వారు వెంటనే ఓటర్ నమోదుకు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈయన వెంట బిల్వోలు నాగేంద్ర, సూపర్‌వైజర్ పద్మావతి, రాఘవేంద్రరెడ్డి, వరలక్ష్మిలు ఉన్నారు.



## మంత్రిగారు మీ విద్యా
## సంస్థలను మూసివేయండి

**-విద్యార్థులు గూగుల్‌లో చదువుకుంటారు- మంత్రి ఉపాధ్యాయులకు క్షమాపణ చెప్పాలి**



**నందికొట్కూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** మంత్రిగారు మీకు మీ కుటుంబ సభ్యులకు సంభధించిన విద్యాసంస్థలను వెంటనే మూసివేయాలని విద్యార్థులు అందరు గూగూల్ ద్వారా చదువుకుంటారని డిటిఎఫ్ రాష్ట్ర నాయకులు గాదె రోశన్న డిమాండ్ చేశారు. మంగళవారం ప్రకాశం జిల్లా ఒంగోలులో జరిగిన గురుపూజోత్సవ వేడుకల్లో పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ టీచర్లను అగౌరవపరుస్తూ చేసిన వ్యాఖ్యాలపై వెంటనే రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు క్షమాపణలు చెప్పాలని గాదె రోశన్న డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు గతంలో విద్యాశాఖ మంత్రిగా చేసిన సురేష్ అనాడు గురువులు కన్న గూగుల్ మిన్న అన్నది గుర్తుకు రాలేదా, కేవలం ఉపాధ్యాయులను అవమాన పరచి వారి మనోభావాలను దెబ్బతీసేందుకు గురుపూజోత్సవం నాడు మంత్రి మాట్లాడడం దారుణమన్నారు. గతంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన బొత్స సత్యనారాయణ సైతం ఉద్యోగులు రాజకీయనాయకుల యొక్క కాళ్ళు మొక్కి పనులు చేయించుకొనాలని మాట్లాడారని, రాష్ట్ర విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్‌ప్రకాశ్ ఏకంగా ఉపాధ్యాయులకు జీతాలు దండగా అని నేనే యూట్యూబ్ ద్వారా విద్యాభోధన చేస్తానని చెప్పడం బట్టి చూస్తే మీరు కేవలం ఉపాధ్యాయులను టార్గెట్ చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం చూస్తున్నదని ఆయన ఆరోపించారు. సకాలంలో ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వడం చేతకాదుకాని ఆరోపణలు చేయడం, విమర్శించడం నాయకులకు అలవాటు అయిందని, పదోన్నతి పొందిన దాదాపు 40 వేల మంది ఉపాధ్యాయులకు ఇంత వరకు వేతనాలు ఇవ్వలేదని ఆయన తెలిపారు. ఉపాధ్యాయ కుటుంబం నుండి రావడమే కాక ఎన్నో విద్యాసంస్థలు నడుపుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్ ఉపాధ్యాయులను అవమానపరచడం తగదని వెంటనే క్షమాపణలు చెప్పాలను డిటిఎఫ డిమాండ్ చేస్తుందన్నారు.

## యువగళం పాదయాత్రలో
## అక్రమ అరెస్టులు దారుణం



**ఆదోని రూరల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రలో యువగళం వాలంటరీలను అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ అన్నారు. బుధవారం మండగిరి గ్రామ పంచాయతీ నందు ఇంటింటి తెలుగుదేశం ప్రచారంలో భాగంగా అమరావతి ఇంటర్‌నేషనల్ స్కూల్ మరియు శారదపీఠం వద్ద ప్రచారం నిర్వహించారు. కృష్ణమ్మ ఇంటింటికి తిరుగుతూ తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ పాదయాత్రకు చంద్రబాబు పూర్తి భద్రత కల్పించారని ఇప్పుడు వైసిపి శ్రేణులు ప్రవర్తించినట్లు జగన్ పాదయాత్ర సమయంలో మేము అలాగే చేసివుంటే ఆయన నడిచేవారా..?అని ప్రశ్నించారు. యువగళం పాదయాత్రకు వస్తున్న ప్రజాధారణ చూడలేక దాడులు చేస్తున్నారని వైసిపి రౌడీల దాడి హేయమైన చర్య అన్నారు. భాదితులపై కేసులు పెట్టడం, అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటన్నారు. 2024ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి రావడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.